ఈనాడు
పశ్చిమగోదావరి

శుక్రవారం అక్టోబరు 18, 2024 5

సులభంగా ఉచిత ఇసుక

- రీచ్‌ల్లోను బుకింగ్
- నేటి నుంచి ఆఫ్‌లైన్ విధానం

భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే: దళారుల ప్రమేయం లేకుండా సామాన్యులకు సైతం సులభంగా ఉచిత ఇసుక అందించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఆన్‌లైన్ విధానంతో పాటు రీచ్‌ల్లో నేరుగా ఆఫ్‌లైన్ విధానంలో బుకింగ్‌కు అవకాశం కల్పించింది. దీంతో ఆన్‌లైన్ విధానంలో వేల టన్నులు సైతం క్షణాల్లో ఖాళీ చేస్తున్న దళారులకు అడ్డుకట్ట పడినట్లయింది. అదనంగా పలు రీచ్‌లు ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానంలో సామాన్యులకు ఇసుక లభించడం లేదు. దీన్ని అధికమించడానికి రీచ్‌ల్లో కూడా నేరుగా నగదు చెల్లించి ఆఫ్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఈ విధానం శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు గనుల, భూగర్భశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో వెల్లడించారు.

● రెండు రోజుల నుంచి ఆన్‌లైన్ విధానం గజిబిజిగా మారింది. పలువురు దళారులు స్లాట్ తెరవగానే బినామీ పేర్లతో బుక్ చేసి అధిక ధరకు విక్రయిస్తున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య వినియోగదారులకు స్లాట్ లభించడం గగనంగా మారింది. దీంతో దళారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. తాజాగా రీచ్‌ల్లో కూడా నగదు చెల్లించి ఆఫ్‌లైన్ విధానంలో ఇసుక పొందేందుకు అవకాశం కల్పించడంతో దళారుల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని వినియోగదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


అందుబాటులో ఉన్న రీచ్‌లు...

జిల్లా పరిధిలో రీచ్‌లు అందుబాటులోకి రావడానికి మరింత సమయం పడుతుందని, తూర్పుగోదావరి జిల్లాలో ఎనిమిది రీచ్‌ల్లో జిల్లా వాసులు ఇసుక పొందవచ్చని గనులు, భూగర్భశాఖ సహాయ సంచాలకులు రవిప్రసాద్ సూచించారు. .ఔరంగబాద్-1, ఔరంగబాద్-2, దొంగగుంటరేవు, ఎర్నమ్మ, కొవ్వూరు, పెండ్యాల, వాడపల్లి, రాజమహేంద్రవరం (కోటి లింగాల రేవు)

ఉపాధికి వేదిక.. పారిశ్రామిక వీచిక

ఒక్కో క్లస్టర్‌కు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు గ్రామీణం, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించిన పారిశ్రామిక ప్రగతికి ఎన్డీయే సర్కారు ఊపిరినిస్తోంది. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక రూపొందించింది. భీమవరంలో ఆక్వా వ్యర్థ పదార్థాల శుద్ధి, యలమంచిలిలో కొబ్బరి ఉత్పత్తుల మార్కెటింగ్, దువ్వలో ప్రింటింగ్ ఆధారిత పరిశ్రమ, ఏలూరులో కార్పెట్ మేకింగ్, గోల్డ్ జ్యూయలరీల అభివృద్ధికి (ఒక్కో క్లస్టర్‌కు)కు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు చేశారు.



› 1 బంగారం

నరసాపురం, తణుకు, భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, ఏలూరు పట్టణాల్లో ఆయా దుకాణాలను బట్టి రోజూ రూ. కోట్లలో లావాదేవీలు నిర్వహిస్తున్నారు. బంగారం కొనుగోలులో చోటు చేసుకుంటున్న మోసాలు, అందులోని నాణ్యతా ప్రమాణాలను గుర్తించేందుకు ఏలూరులో ఒక క్లస్టర్ యూనిట్ నెలకొల్పేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి.

› 2 ఆక్వాకు ఊతం

ఆక్వా పరిశ్రమల వ్యర్థాల శుద్ధికి ప్రతిపాదనలు చేశారు. రొయ్యలు, చేపలు పట్టుబడి తర్వాత భద్రపరిచేందుకు శీతలీకరణ గిడ్డంగులు లేవు. నాణ్యమైన సీడ్, మేతలు, మందులు దొరక్క రైతులు నష్టపోతున్నారు. వాటిని నివారించేందుకు చర్యలు చేపట్టబోతున్నారు.

సాగు: 2.60 లక్షల ఎకరాలు | టర్నోవర్: రూ.18 వేల కోట్లు

› 3 ప్రింటింగ్

దువ్వలో ప్రింటింగ్ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో ప్రింటింగ్‌కు సంబంధించి అనేక చిన్న పరిశ్రమలున్నప్పటికీ ఎక్కువగా విజయవాడపైనే ఆధారపడాల్సి వస్తోంది. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు అసోసియేషన్ ఏర్పాటు చేశారు. దాని ద్వారా జపాన్ పరిజ్ఞానంతో తక్కువ ధరకు క్వాలిటీ అందించే పరికరాలు అందుబాటులోకి రానున్నాయి.

దుకాణాలు : 980 | ఆధారపడిన వారు: 1800

› 4 కొబ్బరి

పాలకొల్లు కేంద్రంగా కొబ్బరి మార్కెటింగ్ జరుగుతోంది. ఇటీవల కాలంలో కొబ్బరి ఉత్పత్తులు పెరగడం, ఇతర రాష్ట్రాలకు సైతం ఎగుమతులు ఊపందుకోవడంతో యలమంచిలిలో కొబ్బరి అనుబంధ పరిశ్రమ స్థాపనకు ప్రణాళిక రూపొందించారు. దింపు, ఒలుపు, ఇతర కార్మికులకు ఉపాధి కలగనుంది.

సాగు విస్తీర్ణం: 49,500 ఎకరాలు
రైతులు: 36 వేలు | దింపు, ఒలుపు కార్మికులు: 8 వేలు

కుట్లు.. అల్లికలు..

నరసాపురం మండలం సీతారాంపురంలో కేంద్ర జౌళిశాఖ నేతృత్వంలో కేంద్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేసుపార్కు ఏర్పాటు చేశారు. అనుసంధానంగా 51 సొసైటీలు ఏర్పాటు చేసి, మహిళలకు అల్లికల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు శ్రమకు తగిన ఫలితం దక్కేందుకు వీలుగా డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో అలంకృతి మినీ లేస్‌పార్కుల పేరిట భవనాలు నిర్మించారు.

ఆకట్టుకునే హస్తకళ

సొసైటీ ఫర్ హెల్త్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్ సంస్థ ఇంటి నుంచి మహిళలు తయారు చేసిన హస్తకళలను ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్ చేసుకునేందుకు శిక్షణ ఇచ్చింది. యలమంచిలి, బాడవ, వై.వి.లంక, వీరవాసరం, నవుడూరు, నరసాపురం, ఎల్.బి.చర్ల, మొగల్తూరు, కేపీ పాలెం, తణుకు తదితర చోట్ల ఎంతోమంది శిక్షణ పొందారు.

ఇక..సాఫీగా ప్రయాణం

- రాష్ట్రీయ రహదారులకు మంచి రోజులు
- నరసాపురం పార్లమెంటు పరిధికి రూ.100 కోట్లు కేటాయింపు


భీమవరం పరిధిలో బైపాస్‌రోడ్డు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పార్లమెంటు పరిధిలోని రహదారులకు కేంద్రం నిధులతో అభివృద్ధి చెందనున్నాయి. భీమవరం, ఉండి, ఉంగుటూరు నియోజకవర్గాల్లోని 3 ప్రాజెక్టులకు సుమారు రూ.100 కోట్లు కేంద్ర రహదారుల మౌలిక వసతుల కల్పనా నిధులు(సీఎఫ్ఆర్ఐ) మంజూరయ్యాయి. సుదీర్ఘ కాలంగా అభివృద్ధికి నోచని రాష్ట్రీయ రహదారులు అయిదింటిని 31.04 కిలో మీటర్ల పొడవునా అభివృద్ధి చేయనున్నారు. ప్రధానంగా సముద్ర తీరం వెంబడి నిర్మించిన కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి 214ను అనుసంధానం చేసే భీమవరం- లోసరి రహదారి ఉంది. జాతీయ రహదారి 16ను కలిసే భీమవరం- పిప్పర రోడ్డుకు 12 కిలో మీటర్ల పొడవునా అభివృద్ధి చేస్తారు.

● నిత్యం రద్దీగా ఉండే తాడేపల్లిగూడెం రహదారి 20 కిలో మీటర్లు అధ్వానంగా ఉంది. గతంలో సుమారు 8 కిలోమీటర్ల పొడవునా భీమవరం నుంచి యండగండి వరకు కొంతమేర అభివృద్ధి చేశారు. ఇప్పుడు అక్కడ నుంచి పిప్పర కూడలి వరకు రాష్ట్రీయ రహదారి కోడేరు-నల్లజర్ల(కె.ఎన్‌రోడ్డు)కు అనుసంధానం చేస్తారు. ఇందుకు రూ.25 కోట్లు కేటాయించారు. భీమవరం నుంచి జాతీయ రహదారి 214కు కలిపే రెండు లింక్‌రోడ్లను ఈ ప్యాకేజీలో చేర్చారు. అందులో ఒకటి భీమవరం- దొంగపిండి వరకు 11.4కిలో మీటర్లు. ఇదే రహదారిలో గూట్లపాడు రేవు కూడలి నుంచి తోకతిప్పమీదుగా బర్రెవానిపేట వద్ద జాతీయ రహదారిని కలుపుతూ 4.130 కి.మీ.కలిపి మొత్తం 15.530 కి.మీ.. రహదారి నిర్మాణం చేపడతారు. ఇందుకు రూ.43 కోట్లు కేటాయించారు. పట్టణ పరిధిలో భీమవరం- పిప్పర రహదారి 5 కి.మీ, భీమవరం బైపాస్‌రోడ్డు 2.643 కి.మీ.పొడవునా చేపట్టే ఈ రెండు పనులకు కలిపి రూ.31.40 కోట్లు కేటాయించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తులు 2,771

- ముసాయిదా జాబితాలో 13,677 మందికి ఓటు
- వచ్చేనెల 6న తుది జాబితా ప్రచురణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు ప్రక్రియ ముగిసింది. జులై 29 నుంచి ఈ నియోజకవర్గంలో ఓటు నమోదుకు అవకాశం కల్పించారు. సెప్టెంబరు 3 వరకు కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో ఫారం-19 ద్వారా ఓటుకు దరఖాస్తులు స్వీకరించారు. 14,191 మంది దరఖాస్తు చేయగా, పరిశీలించి 13,677 మందికి ఓటుహక్కు కల్పించారు. గతనెల 24న ముసాయిదా జాబితా ప్రచురించారు. అప్పటి నుంచి ఈనెల 15 వరకు అర్హుల నుంచి మరోసారి దరఖాస్తులు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. గతనెల 24 నుంచి ఈనెల 15 వరకు కొత్తగా 2,771 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిపైన, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను ఈనెల 30లోగా విచారణ నిర్వహిస్తారు. నవంబరు 6న తుది జాబితా ప్రచురిస్తారు.

జిల్లాల వారీగా కొత్తగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య	
ఏలూరు	284
పశ్చిమగోదావరి	749
కాకినాడ	387
తూర్పుగోదావరి	611
బీఆర్ అంబేడ్కర్ కోనసీమ	609
అల్లూరి సీతారామరాజు	131

తగ్గనున్న ఓటర్ల సంఖ్య.. 2021 మార్చిలో ఈ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలకు పీడీఎఫ్ అభ్యర్థిగా షేక్‌సాబ్జీ విజయం సాధించారు. రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. నవంబరు, డిసెంబరులో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గెలిచిన అభ్యర్థికి 2027 మార్చి వరకే పదవీ కాలం ఉంటుంది. 2021లో జరిగిన ఎన్నికల్లో 17వేల మందికి పైగా ఓటర్లు ఉండగా, ఈసారి ఈ సంఖ్య తగ్గనుంది. తుది జాబితాలో 15వేల పైచిలుకు ఓట్లు మాత్రమే ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్తగా వచ్చిన దరఖాస్తులు, ముసాయిదా జాబితా అభ్యంతరాలపై విచారణ పూర్తి చేసి, నవంబరు 6న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పేనాయక్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



కొత్త పింఛన్లపై ఆశలు
మంజూరుకు కసరత్తు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించడంతో అర్హుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఎన్నికలకు ముందు జిల్లా వ్యాప్తంగా సుమారు 4 వేల మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ నాటి వైకాపా ప్రభుత్వం మంజూరు చేయలేదు. ప్రస్తుతం వారంతా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా అనే విషయం తెలియాల్సి ఉంది. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 24 రకాల కేటగిరీల కింద మొత్తం 23,0123 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో అధికంగా వృద్ధులు 1,23,679, వితంతువులు 49,254, దివ్యాంగులు 27,753 మంది ఉన్నారు. మిగిలిన కేటగిరీల్లో ఒంటరి మహిళలు, కల్లుగీత, మత్స్యకార, చేనేత కార్మికులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉన్నారు. వైకాపా హయాంలో ఆరు నెలలకోసారి ఆరంచెల తనిఖీ పేరుతో ఆదాయపన్ను చెల్లింపు, 300 యూనిట్లకు పైబడి విద్యుత్తు బిల్లు, కారు, సొంత భూమి, ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగి ఉండటం తదితర కారణాలు చూపి పింఛన్లు తొలగించింది. కూటమి ప్రభుత్వం నవంబరు నుంచి పింఛను ఎంపికకు దరఖాస్తులు స్వీకరించనుడటంతో అర్హులు దరఖాస్తు చేసుకోనున్నారు. వృద్ధులైతే వయసు వివరాలు మార్పులు చేయని ఆధార్ కార్డు, వితంతువులు భర్త మరణ ధ్రువపత్రం, దివ్యాంగులకు సదరం, కల్లుగీత, మత్స్యకార, చేనేత కార్మికులకు సంబంధిత శాఖలు జారీ చేసిన ధ్రువపత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా రమణారావు



తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా రాయపూర్ ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్.వి.రమణారావు నియమితులయ్యారు. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రమణారావు గతంలో వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఇప్పటి వరకు ఏపీనిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా హైదరాబాద్‌లోని ఐఐటీ డైరెక్టర్ ఆచార్య బీఎస్ మూర్తి వ్యవహరించారని తెలిపారు.


కల్యాణ క్రతువును నిర్వహిస్తున్న అర్చకులు మోహిని అలంకారంలో స్వామివారు, పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ అధికారులు తదితరులు

పరమానందం.. శ్రీనివాసుడి పరిణయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కలియుగ ప్రత్యక్ష దైవం ద్వారకా తిరుమల శ్రీనివాసుడు పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లను పరిణయమాడిన ఘట్టం భక్తులకు నేత్రపర్వమైంది. ఆశ్వయుజ మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను వేర్వేరు వాహనాలపై మండపానికి తీసుకొచ్చారు. సుముహూర్త సమయాన జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, దేవస్థానం ఛైర్మన్ సుధాకరరావు, ఈవో మూర్తి, అనువంశిక ధర్మకర్త నివృతరావు ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వెండి గరుడ, సింహ వాహనాలపై స్వామివారి గ్రామోత్సవాలు నిర్వహించారు. స్వామివారు మోహిని అలంకరణలో దర్శనమిచ్చారు. ● కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఏడు గంటలకు స్వామివారి రథోత్సవం ఉంటుంది.



అల కల్లోలం
కేపీపాలెంబీచ్‌లో కొబ్బరి తోటల్లోకి చేరిన సముద్రనీరు

మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని సముద్ర తీరంలో గురువారం అలలు కల్లోలంగా మారాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండో రోజు కడలి ఎగసిపడింది. పేరుపాలెంసౌత్, కేపీపాలెంసౌత్, చినమైనవానిలంక, తూర్పుతాళ్లు తదితర గ్రామాల్లో సముద్ర తీరంలో అలలు సుమారు 50 మీటర్ల పైబడి భూభాగంపైకి పోటెత్తాయి. తీరంలోని కొబ్బరి, సరివి తోటల్లోకి నీరు పోటెత్తింది. బీచ్‌లో దుకాణాల వరకూ సముద్ర నీరు వచ్చి చేరింది. ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోలేదు. తీర గ్రామాల్లో పలువురు రైతులకు చెందిన ఆక్వా చెరువులు నీట మునిగాయి.

నేటి నుంచి రీ సర్వే గ్రామ సభలు 6లో

పసిడి పరుగు..!
ధర భగభగ.. అమ్మకాలు వెలవెల

నరసాపురం, న్యూస్‌టుడే:

మార్కెట్‌లో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. సామాన్యుడు గ్రాము కొనడం కూడా గగనంగా మారిపోయింది. దీంతో ఉమ్మడి జిల్లాలో బంగారం కొనుగోళ్లు మందగించాయి. వివాహాది శుభకార్యాలు, అత్యవసర సందర్భాలకు మినహా బంగారం దుకాణాల్లోకి అడుగు పెట్టేందుకు అతివలు సాహసించడం లేదు. ప్రస్తుతం శుభ మూహూర్తాలు కూడా అంతగా లేకపోవడంతో ఉమ్మడి పశ్చిమలో లావాదేవీలు మందగించాయి. భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు తదితర ప్రాంతాల్లో సుమారు 800కు పైబడి బంగారు ఆభరణాల విక్రయ దుకాణాలు ఉన్నా.. రోజు వారీ కొనుగోళ్లు గణనీయంగా తగ్గాయి. కార్పొరేటు సంస్థలకు చెందిన షోరూముల్లో సాధారణ రోజుల్లో నెలకు సుమారు రూ.30కోట్లు, రిటైల్ దుకాణాల్లో రూ.50కోట్లు పైబడి క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.



కీలక మార్కెట్ డీలా.. ఉమ్మడి జిల్లాలో పసిడి మార్కెట్‌కు ప్రధాన కేంద్రమైన నరసాపురంలో 78 బంగారు ఆభరణాల దుకాణాలు ఉన్నాయి. వాటిల్లో సాధారణంగా నెలకు రూ.15 కోట్లు వరకూ క్రయ, విక్రయాలు జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు పెరుగుదల ప్రభావంతో ప్రజలు వెండి, బంగారం కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదని వర్తకులు చెబుతున్నారు. ఆభరణాల బంగారం ధర వంద గ్రాములకు ఇరవై రోజుల వ్యవధిలో సుమారు రూ.28వేలు పెరిగింది. వెండి కిలోకు స్వల్పంగా పెరిగినా ఈ నెలాఖరు నాటికి లక్షకు చేరువవుతుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కొనుగోలుదారులు లేక వ్యాపారాలు ఆశాజనకంగా లేవని బులియన్ వరక్త సంఘ నరసాపురం శాఖ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌జైన్ తెలిపారు.

గతేడాది 100 గ్రాముల బంగారం ధర :	రూ.6.60 లక్షలు
ఇరవై రోజుల కిందట	రూ.7.62 లక్షలు
ప్రస్తుతం	రూ.7.90 లక్షలు
గతేడాది కిలో వెండి :	రూ.88 వేలు
ఇరవై రోజుల కిందట	రూ.93,500
ప్రస్తుతం	రూ.94వేలు

కాసులిస్తే.. పదోన్నతి
☛ ఆరోగ్య సహాయకుల ఎంపికకు బేరాలు

★ 2019 సచివాలయ ఏఎన్ఎం ఉద్యోగుల ఎంపికలో ఓ అభ్యర్థికి మెరిట్ జాబితాలో 20వ స్థానం లోపే వచ్చింది. ఇప్పుడు పదోన్నతుల జాబితాలో అదే స్థానం ఉండాలి. కానీ అసలు అర్హత లేని మరో ఉద్యోగి పేరు ఉంది.

★ 'మీరు సచివాలయ ఆరోగ్య కార్యదర్శిగా పని చేస్తున్నారు కదా.. పదోన్నతుల జాబితాలో మీ పేరు ఉండాలంటే రూ.10వేలు ఇవ్వాలి.' అంటూ ఓ మహిళ నుంచి ఏలూరుకు చెందిన ఓ ఉద్యోగికి ఫోన్ వచ్చింది. దీంతో ఆ మేర నగదు సమర్పించుకున్నారు.

ఈనాడు, ఏలూరు: వైద్యారోగ్య శాఖలో పదోన్నతుల విషయంలో అడ్డగోలు దందాకు తెర తీశారు. సచివాలయాల ద్వారా ఎంపిక చేసినఆరోగ్య కార్యదర్శులను ఆరోగ్య సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొందరు అధికారులు సొమ్ము చేసుకుంటున్నారు. వందల మంది నుంచి భారీగా వసూళ్లు చేసి వాటాలు వేసుకున్నారు.



చక్రం తిప్పిన ఉన్నతాధికారి.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1087 ఆరోగ్య కార్యదర్శు (సచివాలయ ఏఎన్ఎం)లను నియమించారు. తాజాగా వీరిలో మెరిట్ ప్రకారం మల్టీపర్పస్‌హెల్త్ అసిస్టెంట్‌లుగా నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో దాదాపు 230 మందికి పదోన్నతులకు అవకాశం ఉంది. ఇదే అదనుగా వైద్య ఆరోగ్యశాఖలో ఓ మహిళా అధికారి, ముగ్గురు సిబ్బంది ద్వారా వసూళ్ల దందా చేయించారు.

రూ.లక్షల్లో వసూళ్లు.. 2019లో ఇచ్చిన మెరిట్ జాబితాలో మొదటి 230 మంది ప్రస్తుత పదోన్నతులకు అర్హులు. ఉన్నతాధికారి ప్రోద్బలంతో ముగ్గురు సిబ్బంది జాబితాలోని వారందరికీ ఫోన్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 200 మంది నుంచి రూ.20 లక్షల వరకు వసూలు చేశారు.

WANTED

పాలకొల్లులో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతి/యువకులు కావలెను.

Age: 18 సం॥ నుండి 50 సం॥లోపు
❖ సేల్స్ ఆఫీసర్స్ - 10 (M/F)
❖ సేల్స్ మేనేజర్స్ - 50 (M/F)
Qul: 10th to డిగ్రీ

ఇంటర్వ్యూ: 19-10-2024 శనివారం
SVB Quasi Banking, D.No.37-4-11/A, కరణాల వారి వీధి, అబ్బాయి గారి హాస్పిటల్ దగ్గర, SBI ATM పాలకొల్లు W.G.Dt.
80744 54996, 99668 62649

కాటేస్తున్న కాల్ నాగులు

తాడేపల్లిగూడెం అర్బన్, పెంటపాడు, న్యూస్‌టుడే :

ప్రజల అవసరాలే వారి అడ్డగోలు ఆదాయం. రూ..వేలల్లో అప్పులిస్తారు...చక్ర, బారు వడ్డీలు వేసి రెట్టింపు వసూళ్లు చేస్తారు. అప్పు చెల్లించకుంటే వేధింపులకు సైతం పాల్పడుతుంటారు. అక్కడితో ఆగకుండా తీసుకున్నదానికి మూడింతలు వేసి కోర్టు నోటీసులు పంపిస్తారు. అడిగేవారే లేకపోవడంతో జిల్లాలో కాల్‌మనీ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ వేధింపులు తట్టుకోలేక ఊరు వదిలి వెళ్లిపోయినవారు కొందరైతే...ఆస్తిపాస్తులు అమ్ముకుని కుటుంబ సమేతంగా రోడ్డున పడినవారు మరికొందరు.

జిల్లాలోని తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం పరిసర ప్రాంతాల్లో కాల్‌మనీ కేటుగాళ్ల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. కుటుంబ అవసరాలు, విద్య, వైద్యం, వ్యాపారం తదితర అవసరాలకు అప్పులు ఇచ్చి...అడ్డగోలుగా అధిక వడ్డీలు వసూళ్లు చేస్తున్నారు. ఖాళీ ప్రామిసరీ, చెక్కుల మీద అప్పులు తీసుకున్నవారి పరిస్థితి మరింత దయనీంగా మారింది. నిర్ణీత సమయంలో డబ్బులు ఇవ్వకపోతే తీసుకున్న రుణానికి అయిదారు రెట్లు నగదు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. దీంతో ఎవ్వరికి చెప్పాలో తెలియక మానసిక వేదనకు గురవుతున్నావారెందరో ఉన్నారు.



రోజూ వారీ వడ్డీలు

సాధారణంగా నెల వడ్డీకి అప్పు ఇస్తుంటారు. తాడేపల్లిగూడెం పట్టణంలో మాత్రం రోజు వడ్డీకి కాల్‌కేయులు అప్పులు ఇస్తున్నారు. చిరువ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా దందాలకు పాల్పడుతున్నారు. ఓ యువకుడికి అత్యవసరం రావడంతో పట్టణానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి నుంచి రూ.50 వేలను వారం రోజుల్లో ఇస్తానని తీసుకున్నారు. చెప్పిన సమయానికి కాకుండా 20 రోజుల అనంతరం డబ్బులు తీసుకుని వెళ్లారు. తీసుకున్నదానికి రూ.10 వేల వడ్డీ ఇవ్వాలని చెప్పడంతో యువకుడు కంగుతిన్నాడు. గత్యంతరం లేక అడిగినంత చేతిలో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● అత్తిలికి చెందిన ఓ వ్యాపారి వ్యాపార అవసరాల నిమిత్తం పలువురి వడ్డీ వ్యాపారస్తుల వద్ద రూ.20 లక్షల అప్పు తీసుకున్నారు. రెండేళ్లకే అప్పు మొత్తం రూ.40 లక్షలకు చేరుకుంది. సొంతింటిని అమ్మి అప్పులు తీర్చినా వడ్డీలకు కోసం వేధిస్తుండటంతో ఆయన ఊరి వదిలివెళ్లిపోయారు. గ్రామానికి చెందిన మరో వ్యక్తి అప్పులు బాధలు తట్టుకోలేక తాడేపల్లిగూడెం పట్టణంలోని ఓ లాడ్జిలో ఉరేసుకుని మృతి చెందారు. ఇదే తరహాలో మరో యువకుడు కారుపై తీసుకున్న రుణాన్ని చెల్లించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు.

అప్పు తీర్చేందుకు దొంగలుగా మారి..

పెంటపాడు మండలానికి చెందిన దంపతులు ఆర్థిక పరిస్థితి బాగోకపోవడంతో మైక్రో ఫైనాన్స్‌లో అప్పు తీసుకున్నారు. వాయిదాలను సక్రమంగా చెల్లించకపోవడంతో వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో ఏం చేయాలో తెలియక అప్పు తీర్చడం కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. కొన్ని రోజుల కిందట రాచర్ల-వల్లూరిపల్లి మార్గంలో ఒంటరి మహిళ మెడలో బంగారు ఆభరణాలు దొంగిలించేందుకు విఫలయత్నం చేశారు. మహిళ కేకలు వేయడంతో స్థానికులు వారిని పట్టుకుని పెంటపాడు పోలీసులకు అప్పగించారు.



మావుళ్లమ్మ మండల దీక్షాధారణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో అమ్మవారి మండల దీక్షాధారణ పూజలు గురువారం ఉదయం 4.30కు నేత్రపర్వంగా నిర్వహించారు. 104 మంది భక్తులు దీక్షలు స్వీకరించగా ప్రధానార్చకుడు, గురుమాత మద్దిరాల మల్లికార్జునశర్మ సామూహికంగా పూజలు చేయించారు. అమ్మవారి నామసర్మణతో ఆలయప్రాంగణం మార్మోగింది.



(c) eenadu

రేపు విలువిద్య, లాన్ టెన్నిస్ జట్ల ఎంపిక

వీరవాసరం, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికల విలువిద్య, లాన్ టెన్నిస్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి పీఎస్ఎన్ మల్లేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఆర్చరీ ఎంపిక పోటీలు వోల్గా ఆర్చరీ అకాడమీ భీమవరం, లాన్ టెన్నిస్ పోటీలు పాలకొల్లు టౌన్ హాలులో జరుగుతాయన్నారు. వివరాలకు 98660 03225 నంబరును సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

చదరంగం పోటీలు.. జిల్లా చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. ఆర్యవైశ్యవర్తక సంఘ భవనంలో జరిగే పోటీల గోడపత్రాన్ని గురువారం ఆవిష్కరించినట్లు చదరంగం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిశోర్ ప్రకటనలో తెలిపారు.





గొల్లగూడెంలో గోతులు



ద్వారకాతిరుమలలో ఛిద్రమైన రహదారి

దారంతా గోతులే!

భీమడోలు మండలం పొలసానిపల్లి నుంచి ద్వారకాతిరుమల వెళ్లే రహదారంతా గోతులమయమే. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఈ రహదారిలో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో మరమ్మతులు చేపట్టినా అవి మూణ్నాళ్ల ముచ్చటగానే మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, ద్వారకాతిరుమల.**

అగ్రి సెట్‌లో మార్టేరు పాలిటెక్నిక్ విద్యార్థుల సత్తా



లావణ్య, జాహ్నవి, ఉషా కిరణ్

మార్టేరు, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహించిన అగ్రి సెట్-2024 ఫలితాల్లో మార్టేరు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 2, 4, 14 ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1469 మంది అగ్రి సెట్‌కు హాజరు కాగా 1447 మంది అర్హత సాధించారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులైన మట్టా లావణ్య(2వ ర్యాంకు), పి.జాహ్నవి(4వ ర్యాంకు), జక్కి ఉషా కిరణ్(14వ ర్యాంకు) సాధించారన్నారు. తమ కళాశాల నుంచి 32 మంది హాజరైతే వారిలో 100లోపు 11 మంది, 200లోపు 17 మంది ర్యాంకులు సాధించారని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నామాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సులో చేరడానికి ఈ అగ్రిసెట్‌లో అర్హత పొందాల్సి ఉంటుందన్నారు. రెండేళ్ల కాలంలో తమ విద్యార్థులకు పాఠాలతోపాటు ఈ అగ్రి సెట్ కోచింగ్ సైతం ఇచ్చినట్లు చెప్పారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది అభినందించారు.

ఆక్వాలో అధికోత్పత్తికి కృషి అవసరం



ఆక్వా ప్రదర్శనాక్షేత్రాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, మత్స్య సహాయకులు

ఉండి, న్యూస్‌టుడే : చేపలు, రొయ్యల(ఆక్వా) పెంపకంలో తక్కువ ఖర్చుతో రైతులు అధికోత్పత్తి సాధించేందుకు మేలైన సూచనలిచ్చి కృషి చేయాలని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జున రావు సూచించారు. ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ మత్స్య సహాయకులకు చేపలు, రొయ్యల పెంపకంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఆక్వా పెంపకం సమయంలో సకాలంలో సరైన చర్యలు చేపట్టకపోతే నష్టం అధికంగా ఉంటోందన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉత్తమ సలహాలు అందించాలని సూచించారు. ఉండి కేవీకే మత్స్య శాస్త్రవేత్త ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయాల్లో వ్యాధులు రాకుండా నీటి నాణ్యతను మెరుగుపరిచేందుకు కృషిచేయాలని తెలిపారు. వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త దేవి వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ రొయ్యల్లో తెల్లమచ్చల వ్యాధి, ఈహెచ్‌పీలకు ఏవిధమైన మందులూ లేవన్నారు. చెరువు తయారీ దగ్గర నుంచే జాగ్రత్తలు పాటించాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు వినయలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.399 కోట్లు



విడుదలైన నిధుల వివరాలతో ఉన్న గోడపత్రాలతో శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే తదితరులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరంలోని భాజపా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలోని 13 రహదారుల అభివృద్ధికి రూ.399 కోట్లను కేంద్ర కేటాయించిందన్నారు. అందులో దాదాపు 25శాతం నిధులు నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని భీమవరం- లోసరి, భీమవరం- పిప్పర రహదారుల అభివృద్ధికి ఇవ్వడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో రహదారులపై ప్రయాణించలేకపోతున్నామన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామకృష్ణరాజు సూచనలతో రహదారులకు నిధుల విడుదల విషయాన్ని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లానన్నారు. భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ రహదారుల అభివృద్ధి సమయంలో ఎక్కడైనా విస్తరించాల్సి వస్తే స్థానికులు నష్టపోకుండా పనులు చేపడతామన్నారు. నాలుగు వరుసల రహదారులతో భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. రహదారులు అభివృద్ధి చేసే ప్రాంతాల వివరాలున్న గోడపత్రాన్ని ఆవిష్కరించారు.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగరాణి తదితరులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి కవి వాల్మీకి మహర్షి అని కలెక్టర్ నాగరాణి అన్నారు. ఆయన జయంతి వేడుకను కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తోందని అటువంటి గొప్ప కావ్యాన్ని ఆయన మనకి అందించారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖాధికారి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహించనున్న సదరం శిబిరాలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో సూచించారు. అన్ని వసతుల కల్పనతో పాటు వాటిని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తణుకు జిల్లా ఆసుపత్రి, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం ఏరియా ఆసుపత్రుల్లో, ఆకివీడు, ఆచంట సీహెచ్‌సీలలో నిర్వహించే శిబిరాల్లో పరీక్షలు నిర్వహించి ధ్రువ పత్రాలు అందిస్తారని వెల్లడించారు.

వైభవంగా వాసవి అమ్మవారి వెండి రథోత్సవం



రథాన్ని లాగుతున్న ఆర్యవైశ్యులు. అంతర చిత్రంలో అమ్మవారు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పట్టణం ఏలూరు రోడ్డులో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వెండి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా సాగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 250 మంది కళాకారుల నృత్యాలు, విన్యాసాలు, విభిన్న వాయిద్యాలు, బాణసంచా కాల్పుల నడుమ పుర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు కనులపండువగా కొనసాగింది. ముందుగా 108 వెండి కలశాలతో 108 మహిళలు ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించి అమ్మవారిని అభిషేకించారు. విశేష సంఖ్యలో భక్తులు, ఆర్యవైశ్యులు ఈ క్రతువులో పాల్గొన్నారు.

వేంకన్న హుండీ ఆదాయం రూ.19.36 లక్షలు

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 127 రోజులకు రూ.19,36,321లు ఆదాయం వచ్చినట్లు ఈవో ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. పండితవిల్లూరు ఆలయ ఈవో డి.వి.కృష్ణంరాజు పర్యవేక్షించారు.

సోమేశ్వరునికి రూ.7.53 లక్షలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం ఆలయప్రాంగణంలో లెక్కించారు. 124 రోజులకు రూ.7,53,338లు నగదు, 11 గ్రాముల బంగారం, 275 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీ వచ్చినట్లు ఈవో డి.రామకృష్ణంరాజు తెలిపారు. డివిజన్ దేవాదాయశాఖ తనిఖీదారుడు వి.వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

ఉన్నత విద్యతో అపార అవకాశాలు



కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: భారతీయ విద్యార్థులు యూఎస్‌ఏలో ఉన్నత విద్యను అభ్యసిస్తే ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఏపీ నిట్ డీన్ (స్టూడెంట్స్ కెరీర్ అలుమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్) డాక్టర్ కార్తీక్ శేషాద్రి సూచించారు. స్థానిక ఏపీ నిట్ ప్రాంగణంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో 'హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్‌ఏలో ఉన్నత విద్యను అభ్యసించాలని చాలా మంది కలలు కంటుంటారని, కాని అక్కడ ఎలాంటి కోర్సులు అందుబాటులో ఉంటాయో, సౌకర్యాలు వంటివి తెలియక వెనకడుగు వేస్తారని తెలిపారు. విదేశాల్లో ఎంఎస్ కోర్సులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని 30 మద్యం దుకాణాలు



భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 175 మద్యం దుకాణాలకు గురువారం నాటికి దాదాపు 30..ఇంకా ఏర్పాటు చేయలేదు. ఆబ్కారీ శాఖ అనుమతులతో 10 రోజుల పాటు తాత్కాలిక ఏర్పాటు కంటే శాశ్వత లైసెన్సు తీసుకునేందుకు వ్యాపారులు ఇష్టపడటం ఇందుకు కారణం. రూ.99 నుంచి అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉంచడంతో మందుబాబులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. కొన్నిచోట్ల ఇంకా అన్ని రకాలు లేకపోవడంతో వేరే ప్రాంతాలకు వెళ్లి మరీ కొనుగోలు చేసుకుంటున్నామని కొందరు చెబుతున్నారు.

సాంకేతిక ఇబ్బందులతో.. పన్నుల వడ్డింపులో ప్రభుత్వ ప్రకటనకు, అమలు విధానానికి తేడా రావడంతో ఇలా అయితే ఎలా అంటూ వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. 20 శాతం పర్సంటేజీ ఇస్తామని ఆబ్కారీ చట్టంలో పేర్కొన్నారని, 8 శాతం కోత పడటంతో ఇదేం చోద్యమంటూ లబోదిబోమంటున్నారు. సాంకేతిక ఇబ్బందులతో సమస్య తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు.

ఆందోళనల పర్వం.. మద్యం దుకాణాల ఏర్పాటుకు కొన్నిచోట్ల స్థానికంగా అడ్డంకులు తలెత్తుతున్నాయి. నివాసిత ప్రాంతాల మధ్య ఏర్పాటుతో ఇబ్బందులు తలెత్తుతాయంటూ ఆచంట పరిధి వల్లూరుకు చెందిన స్థానికులు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మకు వినతిపత్రాన్ని భీమవరంలో అందజేశారు. నరసాపురం పరిధిలో కూడా అక్కడక్కడా ఇలాంటి సమస్యలున్నాయి

అద్దె దరువుతో.. ఇప్పటి వరకు దుకాణానికి ఉన్న అద్దెలను ఒక్కసారిగా నాలుగైదు రెట్లు పెంచారు. ఇప్పటి వరకు కొనసాగిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లోనే కొనసాగిస్తారని భావించినా అద్దెల భారంతో సొంత స్థలాల్లో ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

దేవస్థానం కాలమానిని, డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు, అధికారులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానం 2025 సంవత్సరం నూతన కాలమానిని, డైరీని ఆలయ ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు గురువారం ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి, ఈఈ భాస్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. సింగిల్ పేజీ కాలమానిని రూ.35, మల్టీ పేజీలైతే రూ.120, డైరీ ధర రూ.150లుగా నిర్ణయించామన్నారు.

నరసాపురంలో అత్యధిక వర్షం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు సగటు వర్షపాతం 18.4 మిల్లీమీటర్లుగా నమోదైంది. అత్యధికంగా నరసాపురంలో 50.6 మి.మీ కురిసింది. పాలకొల్లు 38.4, భీమవరం 37.4, పాలకోడేరు 36.6, వీరవాసరం 30.2, పోడూరు 26.4, మొగల్తూరు 24.6, యలమంచిలి 20.0, ఆచంట 19.0, కాళ్ల 16.2, ఉండి 15.4, ఆకివీడు 14.2.. మిగిలిన మండలాల్లో పది మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

మహారాజ శ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో నర్సాపురం

ఇ.పి.నెం.10/2024 ఇన్ ఎ.ఆర్.సి.243/2022

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నర్సాపురం బ్రాంచ్ ... డి.హెచ్.ఆర్.

మరియు

[illegible]

వాయిదా తేదీ : 18-10-2024

... 888

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

... 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, ... పవర్‌పేట, ఏలూరు-534002.

భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

... అఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ... 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెసర్స్ శ్రీరామ్ ...

[illegible]

తేది: 14-10-2024

ప్రదేశం: ఏలూరు

అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేటి నుంచి రీసర్వే గ్రామసభలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రీసర్వే గ్రామసభలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 15 రోజుల పాటు వీటిని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందేందుకు ఈ సభలు దోహదపడనున్నాయి. గ్రామాల వారీగా షెడ్యూలును అధికారులు వెల్లడించారు.

18.10.24: అజ్జమూరు, నర్సింహపురం, జక్కరం, కొండేపూడి, వేంద్రఅగ్రహారం, కలిసిపూడి,చెరుకువాడ, తోకలపూడి, పంజావేమవరం, వీరేశ్వరపురం, వెలగపల్లి, కొమ్ముగూడెం, పాలి, చింతపల్లి, కోరుమిల్లి, కె.కుముదవల్లి, రాపాకకండ్రిక, తూర్పువిప్పర్రు, కోనాల, పెనుమంచిలి, గొంది, బల్లిపాడు, వెంకట్రామాపురం, మునమర్రు, నత్తారామేశ్వరం, మినిమించిలిపాడు, బూరుగుపల్లి.

19న: తరటావ, కొవ్వాడ, వేంపాడు, గొరగనమూడి, చినపుల్లేరు, పెదపుల్లేరు, మత్స్యపురిపాలెం, చినరామచంద్రపురం, వాకపల్లి, పట్టిపాలెం, కంచుమర్రు, స్కిన్నెరపురం, రాచర్ల, కె.ఇల్లింద్రపర్రు, గోటేరు.

21న: వల్లూరుపల్లి, చినమామిడిపల్లి.

22న: సిద్ధాపురం, కొమరాడ, ప్రత్తాళ్లమెరక, పెన్నాడఅగ్రహారం, వాంద్రం, బొబ్బనపల్లి, వెంకట్రాజపురం, గణపవరం, వెంకట్రామన్నగూడెం, ఈడూరు. ఆకుతీగలపాడు, బోడపాడు, ఏలేటిపాడు, ఐతంపూడి, తేతలి, కరుగోరుమిల్లి, సరిపల్లి, అరట్లకట్ల, రామన్నపాలెం, ఎస్ఇల్లింద్రపర్రు, కవిటం, మేడపాడు.

23న: పెదఅమిరం, విస్సాకోడేరు, ఆర్తమూరు, కలిగొట్ల, నేలపోగుల, మడుగుపోలవరం, జల్లికాకినాడ, సీహెచ్అగ్రహారం, అప్పారావుపేట, మోదగుగుంట, కొమ్మర, పాలూరు, ముదునూరు, దర్శిపర్రు, సూరంపూడి, రాపాక, లిఖితపూడి, ఇలపర్రు, పి.పోలవరం, చించినాడ.

24న: కోళ్లపర్రు, దిర్సుమర్రు, కోపల్లె, వేంద్ర, పాములపర్రు, కోలమూరు, తోలేరు, జగన్నాధపురం, సరిపల్లి, కూనవరం, మంచిలి, యానాలపల్లి, ఎన్ఏఅగ్రహారం, అయినపర్రు, ఓగిడి, కండరవల్లి, సీతారాంపురం, చందపర్రు, నడిపుడి, వెలగలేరు, వేడంగి, కలగంపూడి.

25న: యనమదుర్రు, కొలనపల్లి, గరగపర్రు, పాందువ్వకండ్రిక, మత్స్యపుర్తి, వరదరాజపురం, కొత్తపల్లి, జగ్గన్నపేట, ఉనికిలి, కె.పెంటపాడు, డీసీహెచ్ కండ్రిక, కాకిలేరు, కె.బేతపూడి, గోరింతాడ, వడలి, కొమ్ము చిక్కాల, కాజ.

26న: చినకాపవరం, బేతపూడి, ఏలూరుపాడు, గొల్లలకోడేరు, వెలివర్రు, చిలుకూరు, అండలూరు, అర్ధవరం, నందమూరు, మారంపల్లి, తిరుపతిపురం, జట్లపాలెం, మౌనిజిపాడు, కంతేరు, కొడమంచిలి, సిద్ధాంతం, జుత్తిగ, రావిపాడు.

28న బల్లిపాడు, పరిమెళ్ల.

29న: కుప్పనపూడి, సీసలి, కోరుకొల్లు, మైప, యండగండి, కొణితివాడ, ఆరుళ్ల, గుమ్మంపాడు, వరిఘేడు, రావిపాడు, కావలిపురం, ముద్దాపురం, తిల్లపూడి, చెరుకువాడ, మల్లిపూడి.

30న: చెరుకుమిల్లి, మోగల్లు, ఉణుదుర్రు, రాయకుదురు, జగన్నాధపురం, ఆరవల్లి, మీనవల్లూరు, శేరేపాలెం, ఆగర్రు, పెనుగొండ, మాముడూరు.

31న: పాలకోడేరు.

ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు



నల్లీక్రీక్ గట్టు పనులు పరిశీలిస్తున్న జేసీ తదితరులు

నరసాపురం, యలమంచిలి, న్యూస్‌టుడే: గోదావరి తీర గ్రామాల్లో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు. రూ.20 లక్షలతో చేపట్టిన కాజఅవుట్‌ఫాల్ స్లూయిజ్ షట్టర్ల పనులు, రూ.7.70 లక్షలతో చేపట్టిన రుస్తుంబాద మీడియం, నత్తలావ మైనర్ డ్రెయిన్ స్లూయిజ్ తలుపుల మార్పు, బియ్యపుతిప్పలో రూ.12 లక్షలతో చేపట్టిన నల్లీక్రీక్ గట్టు పటిష్ఠ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో దాసి రాజు, తహసీల్దార్లు టి.రాజరాజేశ్వరి, వై.దుర్గాకిషోర్, గోదావరి హెడ్ వర్క్సు డీఈ ఆర్.కాశీవిశ్వేశ్వరరావు, డ్రెయినేజీ శాఖ డీఈ సీహెచ్ సత్యనారాయణ, ఏటిగట్ల పరిరక్షణశాఖ ఏఈ కేవీ సుబ్బారావు, ఏఈ పావణి తదితరులు ఉన్నారు.

నూరు శాతం అక్షరాస్యత లక్ష్యం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని డీఆర్వో ఉదయ భాస్కరరావు తెలిపారు. ఆయన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో గురువారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పని చేసే రాత్రి కాపలాదార్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా దృష్టి సారించాలని సూచించారు. నూరు శాతం అక్షరాస్యత లక్ష్యం సాధించేలా కేంద్రం చర్యలు ప్రారంభించిందన్నారు. సమావేశంలో వయోజన విద్య డీడీ జీసీహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

తీరంలో అడవి పందుల సంచారం



మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని సముద్ర తీరంలో గత కొంత కాలంగా అడవి పందుల సంచారం ఎక్కువైంది. గోదావరికి వరదలు సంభవించిన సమయంలో అటవీ ప్రాంతం నుంచి కొట్టుకొచ్చి ఈ ప్రాంతంలో ఆవాసాలు ఏర్పరచుకొని ఉంటాయని, సమీపంలోని కృష్ణా జిల్లా గొల్లపాలెంలో కూడా వీటి సంచారం ఉందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పలువురు తరచూ వీటిని వేటాడి మాంసం విక్రయాలు చేస్తున్నారు. నరసాపురం ప్రాంతానికి చెందిన కొంతమంది బుధవారం గొల్లపాలెంలో అడవిపందిని కొనుగోలు చేసి తీసుకొచ్చారు. కిలో అడవి పంది మాంసం రూ.200 నుంచి రూ.300లకు విక్రయించారు.



పురపాలక ఉపాధ్యాయుల ధర్నా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జీవో 117ను రద్దు చేసి పదోన్నతులతో బదిలీ నిర్వహించాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో పురపాలక ఉపాధ్యాయులు ధర్నా గురువారం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు మాట్లాడుతూ దాచుకున్న పి.ఎఫ్ సొమ్ము వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా పరిషత్తు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉన్న సౌకర్యాలు పురపాలక ఉపాధ్యాయులకు కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లోని సెకండరీ పోస్టులను వర్గోన్నతి చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. అనంతరం వినతి పత్రాన్ని డీఈవో జి.నాగమణికి అందజేశారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

EENADU Classifieds

AGRI BUSINESS | JOBS | NURSERY | BUSINESS SERVICES | WANTED DEALERS/AGENTS | REAL ESTATE | PLOT FOR SALE | LEASE/ SALE | TO LET | COMMERCIAL

Volty IoT Solutions 8367307070 9666841234

Veedol

Nerella Raja Automobiles, Mahindra Tractor Showroom, ELURU

Interview on 18-10-2024 From 10 am to 5 pm

గమనిక

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

భీమవరం
● భీమవరం ● ఉండి

వసతి గృహంలో న్యాయమూర్తి తనిఖీలు


సౌకర్యాలపై ఆరా తీస్తున్న సురేశ్‌బాబు

వీరవాసరం, న్యూస్‌టుడే: భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) జి.సురేశ్‌బాబు గురువారం రాత్రి వీరవాసరం బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. భోజన, అల్పాహార మెనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్యానల్ న్యాయవాదులు ఎన్.సుధీర్, రవికిరణ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏఎస్ఆర్ నగర్ ఇండోర్ విద్యుత్తు ఉపకేంద్రం నుంచి చిన అమిరం గ్రామానికి వెళ్లే 11కేవీ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపడుతున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాయలం బైపాస్ రోడ్డులో కొన్ని ప్రాంతాలకు, చినఅమిరం పంచాయతీలో పూర్తిగా సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. పెదగరువు విద్యుత్తు ఉపకేంద్రంలోని బేతపూడి 11కేవీ ఫీడర్‌పై కూడా చెట్ల కొమ్మలు తొలగిస్తున్నట్లు తెలిపారు. దాని పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

రేపట్నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ(కె) బ్యాడ్మింటన్ పోటీలను ఈ నెల 19, 20 తేదీల్లో భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నారు. బాస్కెట్‌బాల్ పోటీలు 26, 27 తేదీల్లో జరుగుతాయని కళాశాల డైరెక్టర్ ఎం.జగపతి రాజు, పి.డి పి.సత్యనారాయణరాజు తెలిపారు.

మహిళను రక్షించిన రైల్వే పోలీసులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను గురువారం భీమవరం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే పోలీసులు రక్షించారు. భీమవరం నర్సయ్య అగ్రహారానికి చెందిన మహిళ కుటుంబ కలహాలతో రైలు పట్టాలపై ఆత్మహత్యకు ప్రయత్నించగా అడ్డుకున్నారు. ఎస్సై రమణ ఆమె భర్తను పిలిపించి ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు.

పంట కాలువలో పూడికతీత పనులు

ఉండి, న్యూస్‌టుడే: పాములపర్రు పంట కాలువలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. ఉండి నుంచి పాములపర్రు వెళ్లే పంట కాలువపై ఉండిలో ఆక్రమణలను ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆధ్వర్యంలో నెల రోజుల కిందటే తొలగించారు. ఆ తర్వాత మొదలైన అధిక వర్షాలకు ఈ పనులు మధ్యలో నిలిచాయి. పదెకరాల తూము ప్రాంతంలో గత రెండ్రోజుల నుంచి పొక్లెయిన్ సహాయంతో తిరిగి ప్రారంభించారు. సాగునీటి ప్రవాహానికి ఏవిధమైన ఆవరోధాలు లేకుండా పనులు చేయిస్తున్నామని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఉపాధి పనులతోనే గ్రామాల ప్రగతి

పాండువ్వ(ఉండి), న్యూస్‌టుడే: ఉపాధి పనులతో గ్రామాల వేగవంతమైన ప్రగతి సాధిస్తాయనే ప్రభుత్వ లక్ష్యాన్ని అందుకునేందుకు కృషి చేయాలని నరేగా సాంకేతిక సహాయకుడు ఓమేగోరాజు తెలిపారు. పాండువ్వలో ఉపాధి పనుల గుర్తింపుపై గురువారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. 23 పనులకు రూ. 30 లక్షల నిధులు ఆవసరమవుతాయని అంచనా వేశామన్నారు. సర్పంచి యామిని ప్రియాంక అధ్యక్షతన జరిగిన సభలో ఉపసర్పంచి దార్లంక మధు, వార్డు సభ్యులు చింతలపాటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటోల్లో చోరీలపై అప్రమత్తత అవసరం

వీరవాసరం, న్యూస్‌టుడే: ఇటీవల ఆటో ప్రయాణికుల వస్తువులు అపహరణకు గురైన ఘటనల నేపథ్యంలో భీమవరం సీఐ శ్రీనివాసరావు గురువారం వీరవాసరంలో ఆటో చోదకులను అప్రమత్తం చేశారు. ఆటోల్లో ప్రయాణించే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై ఎస్‌వీవీ. కృష్ణాజీ, సిబ్బంది ఉన్నారు.

ప్రణాళిక లేకే అవస్థలు!


ఈ చిత్రంలో కనిపిస్తున్నది జగన్నాథపురం గ్రామంలోని పల్లపు వీధి సిమెంటు రహదారి. మూడు దశాబ్దాల క్రితం దీనిని నిర్మించారు. తరువాత కొంత కాలానికి మరోవైపు ఆ రహదారికంటే ఎత్తుగా మరో రహదారి నిర్మించడంతో మురుగు, వర్షపునీరు ఎక్కడికీ వెళ్లే పరిస్థితి లేకపోవడంతో స్థానికులు ఇలా అవస్థలు ఎదుర్కొంటున్నారు.


వీరవాసరం బొంతువారిపేట రహదారి దుస్థితి ఇది. సిమెంటు రహదారి ఉన్నప్పటికీ ఇక్కడ వర్షపునీరు, మురుగు వెళ్లేందుకు డ్రెయిన్ల నిర్మాణం చేపట్టకపోవడం సమస్యగా మారింది.

☛ కాలువలు నిర్మిస్తేనే కష్టాలు తీరేది ☛ అస్తవ్యస్తంగా రహదారులు, డ్రెయిన్ల వ్యవస్థ

వీరవాసరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణ పనులపై ప్రణాళిక లేక జనానికి అవస్థలు తప్పడం లేదు. వర్షం వస్తే సిమెంటు రహదారులపై సైతం రోజుల తరబడి నీరు నిలిచిపోతోంది. విడతల వారీగా నిర్మించే రహదారులు ఎగుడుదిగుడుగా ఉండటం, అనుబంధంగా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టకపోవడం, మురుగు వాలు ఎటు ఉందనే ఆలోచన లేకుండా నిర్మాణాలు చేయడంతో సమస్య తలెత్తుతోంది. పలు గ్రామాల్లో సిమెంటు రహదారులు, సీసీ డ్రెయిన్లు నిరుపయోగంగా మారాయి. ఇటీవల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిమెంటు రహదారులపై మళ్లీ నిర్మించడానికి ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరు చేయడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. వీరవాసరం ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.


తలతాడితిప్ప సిమెంటు రహదారిపై నిత్యం ఇలా మురుగు నీరు నిలిచిపోతోంది. ఇక్కడ డ్రెయిన్లు నిర్మించాలని స్థానికులు అధికారులు, నాయకులకు విన్నవించినా ఫలితంలేదు. కొన్ని ప్రాంతాల్లో వర్షానికి సిమెంటు రహదారులు నీట మునుగుతున్నాయని అదే రహదారిపై మళ్లీ రహదారి నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య: పోలీసు బొమ్మకూడలి దగ్గర రహదారి గుంతలతో ఉంది. అంచులపై వెళ్లాల్సి వస్తోంది. అడ్డదిడ్డంగా వాహనాలు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- వి.శ్రీనాథ్**

సమస్య: ప్రకాశంచౌక్ కూడలి నుంచి లక్ష్మిథియేటర్ కూడలి వరకు పట్టణ పరిధిలో రహదారిపై వర్షం నీరు నిలుస్తోంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. **- ఆర్.జ్ఞానేంద్ర, స్థానికుడు**

సమాధానం: పట్టణంలోని రహదారులపై గుంతలు పూడ్చిస్తున్నాం. వర్షం నీరు నిలిచిపోకుండా డ్రెయిన్లలోకి వెళ్లేలా పనులు చేయిస్తాం. **- పి.త్రినాథ్, ఎంఈ**

పాలకోడేరు, న్యూస్‌టుడే

సమస్య: మోగల్లు పేదల కాలనీ నుంచి గ్రామం మీదుగా విస్తరించిన మురుగు కాలువలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో వర్షం నీరు కాలనీలోనే నిలిచిపోతోంది. **-రాంబాబు, మోగల్లు**

సమాధానం: చెత్త, వ్యర్థాలను తొలగిస్తాం. **సుజాత, కార్యదర్శి**

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: ఎమ్మెల్యే

గొల్లవానితిప్ప, గూట్లపాడు(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: పల్లెలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. గొల్లవానితిప్ప, గూట్లపాడు గ్రామాల్లో గురువారం పల్లె పండగ కార్యక్రమంలో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్‌శాఖ డీఈ స్వామినాయకుడు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.


గూట్లపాడులో శంకుస్థాపన చేస్తున్న రామాంజనేయులు

నేడు పర్యటన

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండలంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శుక్రవారం పర్యటించనున్నారు. మండలంలోని మెంటేపూడి, బాలేపల్లి, దూసనపూడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులు సుమారు రూ. కోటితో అభివృద్ధి చేయనున్న రహదారులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని ఎంపీడీవో కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు.

ధరల అదుపులో ప్రభుత్వాలు విఫలం: సీపీఎం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం పట్టణ నాయకుడు ఎం.వైకుంఠరావు అన్నారు. పట్టణంలోని చినరంగనిపాలెం సీపీఎం శాఖ మహాసభను స్థానిక నాయకుడు చెల్లబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశంలో వైకుంఠరావు మాట్లాడుతూ ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక అల్లాడుతున్నారని వాపోయారు. అనంతరం చినరంగనిపాలెం శాఖ నూతన కార్యదర్శిగా అన్యం రాంబాబును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మద్దాల రాంబాబు, వి.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమమే

పెర్కిపాలెం(వీరవాసరం), న్యూస్‌టుడే: పెర్కిపాలెం సీపీఎం శాఖ మహాసభను స్థానిక నాయకుడు బొక్కా మంగారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా అలమహారాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పాలకొల్లు మార్కెట్, పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు పరిధిలోని మినిమించిలిపాడు మార్గంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. వీరవాసరం మండలం నవుడూరు గ్రామానికి చెందిన బండి గణేశ్వరరావు(22) పోడూరు నుంచి మినిమించిలిపాడు వెళ్తుండగా ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామానికి చెందిన వరద శివరామకృష్ణ పోడూరు వైపు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. స్థానిక చేపల చెర్వుల వద్ద వీరి ఇద్దరి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గణేశ్వరరావుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శివరామకృష్ణను వైద్యం నిమిత్తం భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

దస్తావేజు పోయినది.

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గొల్లవానితిప్ప గ్రామం,ఇంటి నెం.1-30 గ్రామస్థులు కొప్పినేని సత్యనారాయణ గారి కుమారుడు కొప్పినేని నరసింహారావుకు చెందిన ఒరిజినల్ దస్తావేజు (పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు) నకు సంబంధించిన స్థలం దస్తావేజు) ది.23.06.2010న S.R.O గునుపూడి నందు నెం.2219/2010 గా రిజిష్టరు కాబడిన దస్తావేజు జిరాక్స్ నిమిత్తము ది.08.10.2024 వ తేదీన ఒక కవరులో పెట్టుకుని మా యింటి వద్ద నుండి భీమవరం వస్తుండగా దిరుసుమర్రు గ్రామ పరిసర ప్రాంతాలలో సదరు దస్తావేజు పెట్టిన కవరు పడిపోయినది. కావున దొరికినవారు పై అడ్రస్సుకు తెలియ జేయగలరు

కొప్పినేని నరసింహారావు Cell:9494366334

అధిక వర్షాలకు రహదారులు ఛిద్రం


మహదేవపట్నంలో మడుగుని తలపిస్తున్న ఆర్అండ్‌బీ రహదారి

ఉండి, న్యూస్‌టుడే: ఎడతెరపి లేని వర్షాలకు రహదారులు ఛిద్రంగా మారాయి. మహదేవపట్నం వంతెన కూడలి నుంచి చిలుకూరు బీసీ కాలనీ మీదుగా వెలివర్రు, ఉండి వెళ్లే ప్రధాన రహదారికి పలుచోట్ల గుంతలు పడ్డాయి. ఉప్పులూరు నుంచి యండగండి మీదుగా కొండేపాడు వెళ్లే కేకే రహదారి ఇదే దుస్థితికి దిగజారింది. చెరుకువాడ-అర్తమూరు రహదారి పలుచోట్ల అధ్వానంగా తయారైంది. గణపవరం - ఉండిల మధ్య రాష్ట్రీయ రహదారిలో భారీ గుంతలుపడ్డాయి.

పెదపుల్లేరు - చినపుల్లేరు మార్గంలో వివిధచోట్ల పడిన గుంతలు వర్షాలకు మరింత అధికమవుతున్నాయని వాహనచోదకులు ఆవేదన చెందుతున్నారు. ఈ అంశంపై ఆర్ అండ్‌బీ ఏఈ కనుమూరు శ్రీహరిరాజు మాట్లాడుతూ వర్షాలు తగ్గిన వెంటనే మరమ్మతుల పనులు చేపడతామని వివరించారు. గణపవరం- ఉండి రహదారి పనులకు వర్షాలతో ఆటంకం ఏర్పడిందని తెలిపారు.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	వేట్టయన్
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	దేవర
కిషోర్ స్క్రీన్ 1	విశ్వం
కిషోర్ స్క్రీన్ 2	ఇద్దరు
నటరాజ్	జనక అయితే గనక
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	వేట్టయన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సత్యం సుందరం
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	శ్వాగ్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	దేవర
విజయలక్ష్మి స్క్రీన్ 1	మార్టిన్
మహాలక్ష్మి స్క్రీన్ 2	మా నాన్న సూపర్ హీరో

దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఖాళీస్థలాలు

ప్రజారోగ్యంపై ప్రభావం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో ఖాళీస్థలాలు చిట్టడవులు, మురుగు కూపాల్లా మారాయి. ఇవి మురుగు, చెత్తతో నిండిపోయి దోమల ఉద్ధృతికి కారణమయ్యాయి. ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

అధికారులకు ఫిర్యాదులు

పట్టణంలోని ఖాళీస్థలాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు మెరక చేయడంలేదు. వాటికి రక్షణ చర్యలు లేకపోవడంతో చెత్త, మురుగుతో నింపేస్తున్నారు. ఇవి దోమ లార్వా ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. గత కొన్ని నెలలుగా జ్వరాల విజృంభణ పరిశీలిస్తే ఖాళీస్థలాలు అధికంగా ఉన్నచోట బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంది. నివాసిత ప్రాంతాల్లోని ఖాళీస్థలాల మధ్య ఉన్న ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉంటోందని, ఫలితంగా దోమల ఉద్ధృతి గతం కంటే అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని వార్డులను పరిశీలిస్తున్న కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి చూపిస్తున్నారు. మురుగు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితులు వివరించడంతో ఖాళీస్థలాలను మెరక చేసుకుని రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని స్థల యజమానులకు తాకీదులు అందజేయాలని పురపాలక అధికారులను కమిషనర్ ఆదేశించారు.

విస్తరించిన భీమవరం

జిల్లా కేంద్రమైన భీమవరం గత 10 ఏళ్లుగా విస్తరించింది. పలు వార్డుల పరిధిలో ఒక్కోచోట 20 నుంచి 40 ఎకరాల విస్తీర్ణంలో పట్టణం విస్తరించింది. ఇక్కడ ఉన్న ఖాళీస్థలాలే కాకుండా కొన్నేళ్ల క్రితం ఏర్పడిన మారుతీనగర్, నర్సయ్య అగ్రహారం, బ్యాంకుకాలనీ, మెంటేవారితోట, బలుసుమూడి బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో గతంలో 3,338 చోట్ల ఖాళీ స్థలాలు ఉన్నట్టు గుర్తించారు. వాటన్నింటినీ మెరక చేయించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండకపోతే ఏటా మాదిరిగానే వచ్చే ఏడాది కూడా సమస్య వెంటాడటం ఖాయం.


భీమవరంలో నివాసిత ప్రాంతాల మధ్యలో ఖాళీ స్థలాలు


Best Wishes
6th ANNIVERSARY celebrations
SRI KRISHNA HOSPITAL
AKIVIDU
Dr. Bh. Sivaramakrishna Raju
MD Gen.MED
Ph: 253377, Cell: 73375 89277

fssai XL మినరల్ వాటర్‌కు డీలర్స్ కావలెను
అత్యంత క్వాలిటీ, ఫుడ్ లైసెన్స్‌తో 20 సం॥రాలుగా ప్రజాదరణ పొందిన XL బ్రాండ్ & 9 Pure బ్రాండెడ్
★ వాటర్ ప్యాకెట్లు
★ 500 ML., ఒక లీ॥ వాటర్ బాటిల్స్
★ 20లీ॥ B.T. క్యాన్స్
★ 20లీ॥ కూలింగ్ క్యాన్స్‌కు
ఏరియావైజ్ డీలర్స్ కావలెను.
WE'RE HIRING
మినరల్ వాటర్ బాటిల్ & వాటర్ ప్యాకెట్స్ ప్యాకింగ్ మిషన్ ఆపరేటర్స్ కావలెను.

అనుభవం లేని వారికి నెలకి 15000/-
అనుభవం ఉన్న వారికి నెలకి 20000 - 25000/-
● అర్హత: ITI (ఫిట్టర్, ఎలక్ట్రికల్)
● అనుభవం ఉన్నవారికి చదువు అవసరం లేదు
లీలా బేవరేజస్ - పాలకొల్లు
సెల్: 98666 02762

D.N.R.COLLEGE, PG COURSES (AUTONOMOUS), BHIMAVARAM
(Accredited by NAAC at B++ grade)
(Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram)

APPGCET-2024-NOTIFICATION FOR SPOT & CAT- B ADMISSIONS
M.A, M.Com and M.Sc., PROGRAMMES

Applications are invited from eligible candidates seeking admissions in left over vacancies under Spot & Cat-B Admissions quota of M.A. (Economics), M.Com and M.Sc.(Aquaculture, Mathematics, Physics, Bio-Technology, Micro-Biology, Analytical Chemistry, Organic Chemistry, Computer Science), programmes for the academic year 2024-25 as per APSCHE guidelines. Eligible candidates shall contact the college office along with original certificates on or before 23-10-2024.

Status of candidate	Registration Fee Payable
Qualified in APPGCET 2024	500/-
Not qualified/Not appeared in APPGCET-2024	800/-

Selected candidates list will be bulletined in the college notice board. For further details contact: 9441554891, 9959464237, 9705464499.
PRINCIPAL SECRETARY & CORRESPONDENT

ఆదిలక్ష్మి అందరినీ చల్లగా దీవించాలి: తోట


అమ్మవారి సన్నిధిలో పులిహోర కుంభానికి పూజ చేస్తున్న సీతారామలక్ష్మి, భక్తులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆదిలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదంతో భక్తులందరూ చల్లగా ఉండాలని తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి కోరారు. గురువారం శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ ఆలయంలో అమ్మవారి ఎదుట ఏర్పాటుచేసిన పులిహోరం కుంభానికి ఆమె పూజ చేసి అన్నసమారాధన ప్రారంభించారు. అమ్మవారికి స్వర్ణ కిరీటం, గజమాలతో అలంకరించి సహస్ర నామ పూజలు చేశారు.

బాలాత్రిపురసుందరి సన్నిధిలో అన్నసమారాధన

శరన్నవ రాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా మెంటేవారితోటలో బాలాత్రిపురసుందరి ఆలయంలో అన్నసమారాధన నిర్వహించారు. గురువారం అన్నసమారాధన కుంభానికి మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూజలు చేసి అన్నసమారాధన ప్రారంభించారు.

జయహో దుర్గాభవానీ!

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం గునుపూడి నాచువారి కూడలిలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయ వార్షిక మహోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ఒంటెద్దు బళ్ల సంఘం సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.


ఆకివీడులో అమ్మవారి ఊరేగింపు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని 2వ వార్డు పరిధిలో సాయి దుర్గా నగర్ ప్రాంతంలో శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం అమ్మవారిని ప్రత్యేకంగా పువ్వులతో అలంకరించిన వాహనంపై ఊరేగించారు. ఎస్‌వీఆర్ యూత్ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాలకోడేరు : పాలకోడేరులో గొంతేనమ్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఊరేగించారు.

వాల్మీకి జీవితం మార్గదర్శకం

భీమవరం పట్టణం, గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. భారతీయులందరినీ ఐక్యం చేసి ఒక జాతిగా తీర్చిదిద్దిన ఆదికవి వాల్మీకి మహర్షి అని ప్రధానాచార్యురాలు వి.కె.జె.ప్రసూన అన్నారు. అధ్యాపకులు కె.శ్రీనువాసరావు, అరవిందస్వామి, జి.ఉమామహేశ్వరరావు, పి.రాజశేఖర్, అమూల్యరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మన గొప్పతనాన్ని నిర్ణయించేది మన కర్మలే అని వాల్మీకి జీవితం బోధిస్తోందని కేజీఆర్ఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డి.ఎస్.చంద్రాజీ అన్నారు. వైఎస్ఆర్ మెమోరియల్ ప్రథమ శ్రేణి శాఖాగ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారాభివృద్ధి కేంద్రంగా భీమవరం



భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని గోవర్ధన్ థియేటర్ రోడ్డులో నిర్మల హోమ్‌మార్ట్స్ జాగ్వర్ షోరూమ్‌ను ఆంధ్రా, తెలంగాణ బ్రాంచిల హెడ్ అభిజిత్ సింగ్, సూర్య ఇంటర్నేషనల్ ఎండీ డాక్టర్ పి.హరినాథబాబు గురువారం ప్రారంభించారు. అభిజిత్ సింగ్ మాట్లాడుతూ భీమవరంలో వ్యాపార రంగం ఎంతో అభివృద్ధిలో ఉందన్నారు. మేనేజింగ్ పార్టనర్లు పలివెల సురేంద్ర, పి.శ్రీకాంత్, ఉద్దగిరి శివ, కంతేటి రవివర్మ, నవీన్, రాహుల్, నిర్మల్, ఎం.నాగన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

వేంకన్న గరుడోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆశ్వయుజ మాసం పౌర్ణమి సందర్భంగా డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి గరుడోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామివార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి గరుడ వాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు.

నేడు నేత్ర, దంత వైద్య శిబిరం

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు గ్రామంలో ఉన్న దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నేత్ర, దంత ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ట్రస్టు ఛైర్మన్ దాట్ల వెంకటరామ రాజు గురువారం తెలిపారు. ట్రస్టు కార్యాలయంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి(ఆకివీడు), విష్ణు దంత వైద్యశాల(భీమవరం) వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

కాళ్ల(భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: అదనపు కట్నంగా రూ.లక్ష తీసుకురావాలని భర్త, అత్తమామలు, బావ వేధిస్తున్నారని ఏలూరుపాడు గ్రామానికి చెందిన ఎ.నాగలక్ష్మి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. 26 ఏళ్ల క్రితం మావుళ్లయ్యతో ఆమెకు వివాహమైంది. వారికి అబ్బాయి, అమ్మాయి ఉన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై నాళం శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


అమృతమూర్తికి అశ్రునివాళి
ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడు సదా చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య: కలిదిండి వసంతలక్ష్మి
కుమారుడు: కలిదిండి తేజ్ కుమార్- కోడలు: రూప
కుమార్తె: మంతెన శిరీష అల్లుడు: వెంకట రామరాజు
మనుమలు, మనుమరాండ్రు: కలిదిండి శాన్వి, అభిరామ్ వర్మ, మంతెన మనూవర్మ, లహరి
మరియు కుటుంబ సభ్యులు
కీ॥శే॥ కలిదిండి విశ్వనాథరాజు గారు
రిటైర్డ్ లెక్చరర్, తాడేపల్లిగూడెం
జననం: 4-03-1953 మరణం: 10-10-2024
దశాహం: ది. 20-10-2024 ఆదివారం తాడేపల్లిగూడెం కోతిబొమ్మ సెంటర్ రోడ్, గంగాధర రెసిడెన్సీ (ఫ్లాట్ నెం: 403) నందు జరుపబడును. సెల్: 82473 07975, 98851 15730

12 వార్షికోత్సవ శుభాకాంక్షలు 12
12 సం॥లుగా భీమవరం మరియు పరిసర ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించడానికి మరియు అగ్రపథంలో ఉండటానికి అనుక్షణం మా వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న మా పేషెంట్లు, శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
సూర్యచంద్రాస్ డా॥ సంజీవ్ హోమియోకేర్
టౌన్ రైల్వేస్టేషన్ రోడ్, జ్ఞానానంద కంటి ఆసుపత్రి ఎదురుగా, భీమవరం-2
ఫోన్: 08816 - 235758, Cell: 94 94 56 58 58
● హెయిర్ ఫాల్ (జర్మనీ, స్విట్జర్లాండ్ థెరపీ ట్రీట్మెంట్)
● థైరాయిడ్, మైగ్రేన్ ● కీళ్ల నొప్పులు
● స్పాండిలైటిస్ ● నడుమునొప్పి ● కిడ్నీలో రాళ్లకు ఆపరేషన్ లేకుండా చికిత్స
● సైనసైటిస్ మరియు లివర్, డయాబెటిస్, ఐ.బి. గ్యాస్ట్రిక్ సమస్యలు
● సోరియాసిస్ ● బొల్లి మచ్చలు ● ఎలర్జీ, ఆస్తమా ● పైల్స్ & ఫిస్టులా
● సెక్స్ సమస్యలు ● స్త్రీ & చిన్నపిల్లల సమస్యలు
● మోకాలి నొప్పులు మరియు కీళ్లు అరుగుదల సమస్యలకు ప్రత్యేక జర్మనీ మందులతో వైద్యం చేయబడును.

డా॥ సత్య సంజీవ్ చిక్కం
B.H.M.S., M.D. (Homeo)
Reg. No. 6859

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

గొంతేలమ్మ గ్రామోత్సవం



పెనుగొండ, న్యూస్‌టుడే: వడలిలో గొంతేలమ్మ ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం గొంతేలమ్మ మట్టి ప్రతిమకు పూజలు చేశారు. పురవీధుల్లో మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మంచినీటి చెరువులో నిమజ్జనం చేశారు.

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మార్టేరు, న్యూస్‌టుడే: పూర్ణిమ నేపథ్యంలో నెగ్గిపూడిలో కనకదుర్గమ్మ, పసుపులమ్మలకు పూజలు చేసి అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. మార్టేరు గ్రామదేవత శ్రీపోలేరమ్మ అమ్మవారికి పంచామృతాలు, పసుపు నీళ్లతో అభిషేకాలు నిర్వహించారు.

పాలమూరులో అన్నసమారాధన

పెనుమంట్ర, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి మహోత్సవాల ముగింపులో భాగంగా గురువారం పొలమూరు మలకా వారి రామాలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



రథంపై ఊరేగుతున్న కంచి కామాక్షి అమ్మవారు

దేవీ నిమజ్జనాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు పాలకొల్లు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం పలు వేదికల నుంచి అమ్మవార్లను వాహనాలపై ఉంచి ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. శ్రీచక్ర సమేత కంచి కామాక్షమ్మ ఆలయంలో పూజలు చేశారు. పలు కూడళ్ల వద్ద అన్నసమారాధన చేశారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి గ్రామోత్సవం చేశారు. అనంతరం కాలువలో నిమజ్జనం చేశారు. కెనాల్‌రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో ఉత్సవ మూర్తికి గ్రామోత్సవం చేశారు.

పవన్ ఫొటోలేదని అసంతృప్తి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గంలో పల్లె పండగ కార్యక్రమం సందర్భంగా, రోడ్లు, డ్రెయిన్లు శంకుస్థాపన సందర్భంగా వేసిన శిలాఫలకాలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో ముద్రించలేదని, ఆచంటతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసేన శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం అంతర్గత సమావేశం నిర్వహించుకున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. విషయం తమ జిల్లా అధ్యక్షుడు కొటికెలపూడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించినట్లు వివరించారు.

శ్రీకృష్ణ దేవరాయలకు నివాళి



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ బొమ్మల కూడలి వద్ద శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతిని గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా వేదంగి విశ్వ మానవ వేదిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

అందుకుంటే అతివే అగ్రగామి!



✦ ఆహార శుద్ధి రంగానికి ప్రభుత్వ ఊతం
✦ స్వయం సహాయక సంఘాలకు అవకాశం

పాలకొల్లు, న్యూస్‌టుడే

ఆహార శుద్ధి రంగంలో ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు, ఉత్పత్తులు పెంచటం, వాటికి మార్కెటింగ్ కల్పించడానికి సమగ్ర విధానాన్ని విడుదల చేసింది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలేగాని పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లోని డ్వాక్రా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆదాయ పరంగా ముందడుగు వేయడంలో సందేహం లేదు. ఒక్కో స్వయం సహాయక సంఘానికి సరాసరిన 10 మంది సభ్యులున్నారు.



ఆహార రంగంలో

ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల్లో ఆహారాలను తయారు చేసి విక్రయించే మహిళలు అనేక గ్రామాల్లో ఉన్నారు. ఆచంట నియోజకవర్గంలోని మంచిలిలో తయారు చేసే పూతరేకులు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవిదేశాల్లో ప్రాముఖ్యతను సంతరించుకుంది. యలమంచిలి మండలం చించినాడ, కలగంపూడి గ్రామాల్లో మహిళలు తయారుచేసే పిండివంటలు, మాంసాహార పచ్చళ్లకు అంతే గిరాకీ ఉంది. విదేశాల్లో స్థిరపడినవారు ఎందరో ఆర్డర్లపై తీసుకెళ్తుంటారు. వీరు తయారు చేసే వంటకాలకు మార్కెటింగ్ కల్పించి రాయితీపై సూక్ష్మరుణాలిచ్చినా మరికొంత మందికి ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆదాయం పెరగడానికి బాటలు పడనున్నాయి.

లేసు అల్లికలకు

నరసాపురం లేసు పార్కు ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది. ఈ పార్కు కేంద్రంగా ఉభయగోదావరి జిల్లాల్లోని వేలాది మంది మహిళలు గతంలో ఉపాధి పొందేవారు. చేతివృత్తుల్లో భాగంగా మహిళలు తయారు చేసే లేసు అల్లికలకు మంచి గిరాకీ ఉంది. ఆయా ఉత్పత్తులకు విలువ జోడింపు లభిస్తే మళ్లీ పూర్వ వైభవం రావడంతోపాటు అతివల ఆదాయానికి ఊతం లభిస్తుందని పలువురు భావిస్తున్నారు.

రాయితీలతో మేలు..

మహిళలకు మూలధన పెట్టుబడిపై ఏపీలో 35శాతం పైబడి రాయితీ అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించడం మేలు చేయనుంది. స్వయం సహాయక సంఘాలు స్థాపించే సూక్ష్మ, స్థూల చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందించనుండటంతో ఆ దిశగా మరిపలు దృష్టి సారించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఉన్న వనరులు, అనుభవం, అవకాశాలను మేళవిస్తే అతివలే అగ్రగామిగా నిలిచే అవకాశం ఉంది. దీనిపై డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్ స్పందిస్తూ పూర్తి మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉందన్నారు.

మండలం	ఆచంట	పాలకొల్లు	పోడూరు	యలమంచిలి	నరసాపురం	మొగల్తూరు
గ్రామ సంఘాలు	42	37	34	81	59	68
సహాయక సంఘాలు	1483	1073	1438	1454	1934	1843

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట : 91212 29087

పెనుగొండ, న్యూస్‌టుడే

సమస్య: పెనుగొండ - రాజగూడెం సచివాలయం సమీపంలో మూడు వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రివేళలకు ఇబ్బందులు పడుతున్నాం. **- తానేటి భాస్కరకుమార్, పెనుగొండ**

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- టి.రత్నాకరరావు, పంచాయతీ కార్యదర్శి, పెనుగొండ**

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్న భవనంపై పాదులు, తుప్పలు కమ్మేశాయి. **- ఎన్.వెంకటేశ్వరరావు, కె.బేతపూడి.**

సమాధానం: అంగన్‌వాడీ కేంద్రం భవనం పైకప్పుపై పెరిగిన తుప్పలు, పాదులను తొలగించాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తా. **- కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ, నరసాపురం.**

మద్యం దుకాణంపై కలెక్టరుకు ఫిర్యాదు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరులో ఆర్అండ్‌బీ రహదారి పక్కన ఏర్పాటు చేసిన మద్యం దుకాణంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గురువారం వల్లూరు మహిళలు, సీపీఎం నాయకులు భీమవరంలో కలెక్టర్ నాగరాణికి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే గ్రామంలో ఆందోళన, ధర్నాలు నిర్వహించారు. గతంలో ఇక్కడ దుకాణం పెట్టకుండా అడ్డుకున్నామని, మహిళలకు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పవని కలెక్టరుకు వివరించారు.



కలెక్టరు నాగరాణికి వినతి పత్రం ఇస్తున్న వల్లూరు మహిళలు

పెనుగొండలో.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ సీతారామపేటలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మహిళలు గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ జి.అనితాకుమారికి సమస్యను వివరించారు. సీపీఎం నాయకుడు షేక్ పాదుషా మాట్లాడుతూ నివాస ప్రాంతాలకు దూరంగా మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని, మహిళలకు ఇబ్బంది లేకుండా చూడాలని వివరించారు.



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మద్యం దుకాణం తొలగించాలని ధర్నా చేస్తున్న మహిళలు

ప్రత్యేక ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి

పోడూరు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. పల్లె పండగ, గ్రామ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పండితవిల్లూరులో రూ.18 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం, తాగునీటి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక ఎస్సీ, బీసీ ఏరియాలో రూ.27లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాలను పితాని ప్రారంభించి చిన్నారులతో ముచ్చటించారు. ఎంపీపీ కుసుమే సుమంగళి, సర్పంచి ఇళ్ల లక్ష్మీచంద్రిక తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారులతో ఎమ్మెల్యే పితాని

మండలానికి రూ.3.50 కోట్లు మంజూరు.. పెనుగొండ, న్యూస్‌టుడే: పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పెనుగొండ, వడలి, సిద్ధాంతం, చినమల్లం గ్రామాల్లో డ్రెయిన్లు, సీసీ రహదారుల నిర్మాణ పనులకు రూ.3.50 కోట్లు మంజూరు చేశారని ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ నిధులతో 11 పనులు చేపడతారన్నారు. పెనుగొండలో అయిదు, వడలిలో మూడు, సిద్ధాంతంలో రెండు, చినమల్లంలో ఒక పని చేపడతారన్నారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు

నరసాపురం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా బీచ్‌కు అత్యధికంగా పర్యాటకులు రానున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్డీవో దాసి రాజు సూచించారు. బీచ్‌లో చేపట్టాల్సిన రక్షణ చర్యలు, ఏర్పాట్లపై గురువారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. బీచ్‌కు వచ్చే పర్యాటకులు స్వీయచిత్రాలు తీసుకొనేందుకు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు, పర్యాటకుల రక్షణకు సీసీ కెమెరాలు, కంట్రోలు రూములు ఏర్పాటు చేయాలని ఆర్డీవో సూచించారు. అదనపు ఎస్పీ మురళీకృష్ణ పోలీసుశాఖ ద్వారా చేపట్టాల్సిన రక్షణ చర్యలు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజు

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సీపీఎం నాయకులు ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తికి వినతిపత్రం అందించారు.



ఎంపీడీవో సూర్యనారాయణమూర్తికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజారంజక ప్రభుత్వమిది

మంత్రి రామానాయుడు


పాలకొల్లు, యలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజారంజకంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా ఆయన యలమంచిలి మండలం ఆర్యపేట, మేడపాడు గ్రామాల్లో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారుల పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. బాపూజీ కలలుగన్న స్వరాజ్య స్థాపన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. మద్యం దుకాణాల ద్వారా వేల కోట్లు దోచుకున్న వైకాపా నేతల్లా కాకుండా దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా లాటరీ తీయడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు వాటిని అప్పగించామన్నారు. కేవలం దరఖాస్తుల రుసుం ద్వారానే రూ.1800 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఎన్నికల హామీలు అన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తున్నామన్నారు. కూటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకావిష్కరణలో నిమ్మల

సినీ హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుక

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుక సీతారాంపురం సౌత్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు ప్రభాస్ పుట్టిన రోజు కేకు కోసి అందరికీ పంచారు.



సీతారాంపురం సౌత్‌లో కేక్ కోస్తున్న మాధవనాయుడు

అవి ఇవి అన్నీ

నేటి నుంచి రీసర్వే గ్రామ సభలు.. పోడూరు, న్యూస్‌టుడే: రీ-సర్వే జరిగిన గ్రామాల్లో భూములకు సంబంధించి సర్వే సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 18 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలాన్ ఫాజిల్ తెలిపారు. 18న మినిమించిలిపాడు, 19న జగన్నాథపురం, 22న కవిటం, 23న పి.పోలవరం, 24న వేడంగి, 26న కొమ్ముచిక్కాల, 26న రావిపాడు గ్రామాల్లోని సచివాలయాల వద్ద ఈ సభలు జరుగుతాయని చెప్పారు.

వైద్య శిబిరం.. పెనుగొండ, న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వడలి పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామ స్థాయి వైద్య శిబిరం నిర్వహించారు. ఏఎన్ఎంలు శాంతకుమారి, రోజాకుమారిలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు.

నీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష.. పోడూరు, న్యూస్‌టుడే: నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణపై సంబంధిత శాఖాధికారులతో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సమీక్షించారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మాట్లాడారు.

భూ సమస్యలపై గ్రామాల్లో సదస్సులు.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: రీసర్వే జరిగిన గ్రామాల్లో భూసమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 18 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వై.రవికుమార్ తెలిపారు. 18న నత్తారామేశ్వరం, 22న సోమరాజు ఇల్లింద్రపర్రు, 24న వెలగలేరు, 26న జుత్తిగ, 29న మల్లిపూడి, 30న మాముడూరులో ఈ సదస్సులు జరుగుతాయని చెప్పారు.

నట్టల నివారణతో ప్రయోజనం.. నరసాపురం, న్యూస్‌టుడే: ముందస్తుగా చేపట్టే నట్టల నివారణ కార్యక్రమంతో ప్రయోజనం ఉంటుందని పశువైద్యుడు ఇంజేటి సురేంద్ర అన్నారు. సారవ, లక్ష్మణేశ్వరంలోని మేకలు, గొర్రెలకు నట్టల నివారణ ఔషధాలు వేశారు. ఈ సందర్భంగా సురేంద్ర జీవాల పోషకులకు యాజమాన్య పద్ధతులు వివరించారు.

చెత్త సమస్య మళ్లీ మొదటికి..

డంపింగ్‌యార్డు ఏర్పాటుకు అవాంతరాలు

నరసాపురం, న్యూస్‌టుడే

నరసాపురంలో డంపింగ్‌యార్డు సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. పట్టణంలో సేకరించిన చెత్త వేసేందుకు డంపింగ్‌యార్డు లేకపోవడంతో హిందూ శ్మశానవాటిక సమీపంలో వశిష్ఠ గోదావరి గట్టుపైనే వేస్తున్నారు. తర్వాత యంత్రాలతో గోదావరిలోకి గెంటుతున్నారు. తరచూ ఇలా చేస్తుండటంతో జీవనది గోదావరి జలాలు కలుషితమవుతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.



నరసాపురం: వశిష్ఠ గోదావరి గట్టుపై వేసిన చెత్త

తరలించేందుకు ఆటంకం.. గత వైకాపా ప్రభుత్వంలో డంపింగ్‌యార్డును నరసాపురం గ్రామీణ పరిధి వేములదీవితూర్పులో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఆ గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తదనంతరం రుస్తుంబాద పంచాయతీ మండావారితోట సమీపంలో డంపింగ్‌యార్డు నిమిత్తం నాలుగు ఎకరాలు సేకరించారు. దీనిపై మండావారితోట ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేసినా అప్పటి నేతలు పట్టించుకోలేదు. ఇటీవల ఆ ప్రాంతానికి డంపింగ్‌యార్డు తరలించే ప్రయత్నం చేసిన సందర్భంలో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఏర్పాటు ప్రయత్నాన్ని విరమించారు. దీనిపై ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేయనున్నామన్నారు. తొందరలోనే డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

రైతులకు పరిహారం ఆ ప్రాంతంలో డంపింగ్‌యార్డు కోసం భూసేకరణకు సుమారు రూ.3.50 కోట్లు అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఎకరాకు రూ.69 లక్షలు చొప్పున చెల్లించే ఒప్పందంపై 4.20 ఎకరాలు రైతుల నుంచి సేకరించారు. దానికి పురపాలక సంఘం నుంచి రూ.1.75 కోట్లు, ప్రభుత్వం రూ.1.75 కోట్లు భరించాల్సి ఉంది. పురపాలక సంఘం వాటా నిధులు చెల్లించినా రాష్ట్రప్రభుత్వ వాటా విడుదల కాలేదు. దీంతో ఆ ప్రక్రియ నిలిచింది. కూటమి ప్రభుత్వం ఇటీవల ఆ నిధులు విడుదల చేసింది. రైతుల ఖాతాలకు రూ.2.89 కోట్లు పరిహారం జమ చేశామని ఆర్డీవో దాసి రాజు తెలిపారు.



గోదావరిలోకి గెంటిన చెత్త

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పాలకొల్లు మార్కెట్, పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు పరిధిలోని మినిమించిలిపాడు మార్గంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. వీరవాసరం మండలం నవుడూరు గ్రామానికి చెందిన బండి గణేశ్వరరావు(22) పోడూరు నుంచి మినిమించిలిపాడు వెళ్తుండగా ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామానికి చెందిన వరద శివరామకృష్ణ పోడూరు వైపు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. స్థానిక చేపల చెర్వుల వద్ద వీరి ఇద్దరి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గణేశ్వరరావుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శివరామకృష్ణను వైద్యం నిమిత్తం భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు.

వివాహిత అనుమానాస్పద.. నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో బుధవారం ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో గురువారం మృతిచెందారు. స్థానికుల కథనం ప్రకారం.. ఆ వివాహిత కుమారుడు పాఠశాలలో గుర్తింపు కార్డు పోగొట్టుకున్నాడు. దీనిపై కుటుంబ సభ్యుల మధ్య జరిగిన పరిణామాలతో ఆమె ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె తల్లిదండ్రులు విశాఖపట్టణం నుంచి రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించి తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గోతిలో పడి వాహనచోదకుడికి గాయాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: బ్రాహ్మణచెర్వు-పొలమూరు రోడ్డులో గురువారం జరిగిన ప్రమాదంలో వాహన చోదకుడికి గాయాలయ్యాయి. ఈ మార్గంలోని ఇటుకల బట్టీ ప్రాంతంలో శ్రీను అనే వ్యక్తి పొలమూరు వైపు వస్తుండగా వర్షపు నీటితో ఉన్న గోతిని గుర్తించక అటువైపు వెళ్లాడు. ఈ క్రమంలో వాహనం అదుపు తప్పడంతో ఆయన కింద పడటంతో కాళ్లు, చేతులకు గాయాలు కాగా అటువైపు వెళ్తున్న ప్రయాణికులు సపర్యలు చేసి ఆసుపత్రికి తరలించారు. నౌడూరు ప్రాంతంలో సైతం ఈ రకంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

దాడిచేసిన వ్యక్తిపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: యువతిపై దాడిచేసిన వ్యక్తిపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన సయ్యద్ నగీనా ఈ నెల 15న కాటన్‌పార్కుకు వెళ్లారు. ఆ సమయంలో మొగల్తూరుకు చెందిన చిప్పల ప్రేమ్‌కుమార్ ఆమెతో గొడవపడి దాడిచేశాడు. దుస్తులు చించివేశాడు. ఘటనకు సంబంధించి సయ్యద్ నగీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

తమ్ముడిపై అన్న కత్తితో..

పాలకొల్లు మార్కెట్, పోడూరు, న్యూస్‌టుడే: ఆస్తి తగాదా విషయంలో తమ్ముడిపై అన్న కత్తితో దాడి చేసిన ఘటన పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక గ్రామానికి చెందిన అన్నదమ్ములైన చింతపల్లి వీరవెంకట సత్యనారాయణ, చింతపల్లి కుమారస్వామిలకు కొంతకాలంగా ఆస్తి పంపకం విషయమై వివాదం నడుస్తోంది. గురువారం మరోసారి వీరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలోనే అన్న సత్యనారాయణ తన తమ్ముడు కుమారస్వామిపై కత్తితో దాడి చేశాడు. గాయపడిన స్వామి పోలీసులను ఆశ్రయించి అన్నపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు.

బాలికకు పాముకాటు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం కొంతేరుకి చెందిన అడ్డాల విరోధిక (10) బాలిక గురువారం ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో పాము కరిచింది. వెంటనే పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లడంతో వైద్యులు చికిత్స అందించారు. బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెనుగొండ, గ్రామీణ, ఆచంట, నరసాపురం, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు నిర్వహణ పనుల నిమిత్తం పెనుగొండ, వడలి, కొఠాలపర్రు, సోమరాజుచెరువు, సిద్ధాంతం, ఇలపర్రు, ములపర్రు, తామరాడ, రామన్నపాలెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. ● మార్టేరు, ఆలమూరు, పెనుమంట్ర, ఆచంట, వల్లూరు, పోడూరు, కొమ్ముచిక్కాల విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు. ● పాలకొల్లు పట్టణంలోని చినమామిడిపల్లి, లాకుపేట, స్టీమర్‌రోడ్డు, కోవెలగుడి, గోదావరిగట్టు ఏరియా, లాక్‌పేట, పాలకొల్లు రోడ్డు, దిగమర్రు, కొత్తపేట, పెంకుళ్లపాడు గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.



వాల్మీకి నివాళి అర్పిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

యువత వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి

మార్టేరు, పోడూరు, న్యూస్‌టుడే: నేటి యువత వాల్మీకిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్టేరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.రాధిక అన్నారు. స్థానిక కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పోడూరు తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ మౌలాన్ ఫాజిల్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

తూడు, డెక్క తొలగించారు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్‌లోని ప్రధాన పంట కాలువ నుంచి మొగల్తూరు మండలం రామన్నపాలెం తదితర గ్రామాలకు సాగునీరందించే ఉప కాలువకు సాగునీరు వెళ్లేందుకు సీతారాంపురం సౌత్ గ్రామ పరిధిలోని మినీ లాకుల వద్ద తూడు, డెక్క, వ్యర్థాలు పేరుకుపోయాయి. ఈ సమస్యపై ఈ నెల 16న ఈనాడులో 'ముందుకు సాగని సాగు నీరు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి జలవనరుల శాఖ ఏఈఈ బి.మోహనకృష్ణ మినీ లాకుల వద్ద పేరుకుపోయిన తూడు, వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఈనాడు కథనానికి స్పందన

దస్తావేజులు పోయినవి

నాక్లయింట్ ప.గో॥ జిల్లా పెనుగొండ మండలం వడలి గ్రామ కాపురస్తులు వీరి లక్ష్మి W/o. కృష్ణమూర్తి గారికి చెందిన పొలం ఒరిజినల్ దస్తావేజులు నెం: 1603/1993 మరియు వీరి పోతురాజు S/o. కృష్ణమూర్తి గారికి చెందిన ఇంటి ఒరిజినల్ దస్తావేజులు నెం: 2055/2014 రెండు ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ కొరకు వడలి నుండి పెనుగొండ వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికినవారు తెలియజేయగలరు.

వేంద్ర రవికుమార్ B.A., B.L.,
అడ్వకేట్, తణుకు
సెల్: 99890 32856

fssai XL మినరల్ వాటర్‌కు డీలర్స్ కావలెను

అత్యంత క్వాలిటీ, ఫుడ్ లైసెన్స్‌తో 20 సం॥రాలుగా ప్రజాదరణ పొందిన XL బ్రాండ్ & 9 Pure బ్రాండెడ్
★ వాటర్ ప్యాకెట్లు
★ 500 ML., ఒక లీ॥ వాటర్ బాటిల్స్
★ 20లీ॥ B.T. క్యాన్స్
★ 20లీ॥ కూలింగ్ క్యాన్స్‌కు
ఏరియావైజ్ డీలర్స్ కావలెను.

WE'RE HIRING
మినరల్ వాటర్ బాటిల్ & వాటర్ ప్యాకెట్స్ ప్యాకింగ్ మిషన్ ఆపరేటర్స్ కావలెను.
అనుభవం లేని వారికి నెలకి 15000/-
అనుభవం ఉన్న వారికి నెలకి 20000 - 25000/-
● అర్హత: ITI (ఫిట్టర్, ఎలక్ట్రికల్)
● అనుభవం ఉన్నవారికి చదువు అవసరం లేదు

లీలా బేవరేజస్ - పాలకొల్లు
సెల్: 98666 02762

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

గొర్రెలకు నట్టల నివారణ మందు


మందు వేస్తున్న వైద్యాధికారి విజయకుమార్

పట్టెంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి రైతు సన్నజీవాలకు నట్టల మందు వేయించాలని మండల పశువైద్యాధికారి విజయకుమార్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31 వరకు నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నారు. గురువారం పట్టెంపాలెంలో సుమారు 258 గొర్రెలకు నట్టల నివారణ మందు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టంపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ప్రసాద్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ఎస్ ప్రసాద్ సూచించారు. గురువారం తాడేపల్లిగూడెం మర్చంట్స్ అఫ్ కామర్స్ భవనంలో సమాచార హక్కుచట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అడిగిన సమాచారం రాకపోతే ఏమి చేయాలో వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, సహకార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

తాడేపల్లిగూడెం	:79950 67078
పెంటపాడు	:79939 36123
తణుకు గ్రామీణ	:85558 50851
అత్తిలి	:91548 46774

10 AM to 1 PM

పెంటపాడు, న్యూస్‌టుడే

సమస్య : పెంటపాడు మండలం ఉమామహేశ్వరం ఎస్సీ కాలనీలో డ్రెయిన్లలో పూడిక తొలగించి చాలా కాలమైంది. ప్రస్తుతం వర్షాలతో పూడిపోయింది. - **రాజేష్, స్థానికుడు**

సమాధానం : డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. - **అప్పారావు, పంచాయతీ కార్యదర్శి**

సమస్య : పెంటపాడు మండలం రావిపాడులోని పలు వార్డుల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. ఫలితంగా ఇళ్లలో చెత్త పేరుకుపోతోంది. - **సత్యనారాయణ, గ్రామస్థుడు**

సమాధానం : చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం. - **శేఖర్, పంచాయతీ కార్యదర్శి**

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే

సమస్య : ఉరదాళ్లపాలెం ప్రధాన రహదారిపై చెత్తాచెదారం వేస్తున్నారు. విపరీతమైన దుర్వాసన వస్తోంది. - **రాంబాబు, ఉరదాళ్లపాలెం**

సమాధానం : రహదారిపై చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **టీరున్నీస్, కార్యదర్శి, ఉరదాళ్లపాలెం**

సమస్య : గ్రామంలో డ్రెయిన్లలో చెత్త వేయడంతో మురుగు పారక దోమల వృద్ధి చెందుతున్నాయి. - **గణేష్, బల్లిపాడు**

సమాధానం : డ్రెయిన్లను శుభ్రపరిచి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ పిచికారీ చేయిస్తాం. - **ఫణిరాజ్, కార్యదర్శి, బల్లిపాడు**

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

సమస్య: తాడేపల్లిగూడెం పట్టణం శేషమహల్ రోడ్డులోని చిన ఆంజనేయస్వామి ఆలయం వెనక కల్వర్టుపై ఊచలు పైకి రావడంతో వాహన చోదకులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు - **శంకర్, స్థానికుడు**

సమాధానం: కల్వర్టుకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపడతాం - **ఏసుబాబు, పురపాలక కమిషనర్**

సమస్య: తాడేపల్లిగూడెం పట్టణం భాగ్యలక్ష్మిపేటలోని శివారు ప్రాంతాల్లో పందుల సంచారంతో పరిసరాలు కలుషితం అవుతున్నాయి. - **ప్రవీణ్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి పందుల సంచారాన్ని అరికట్టేలా చర్యలు చేపడతాం. - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

జలమయంగా రహదారులు



అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గురువారం తెల్లవారు జాము నుంచి కుండపోత వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచి కాలువలను తలపించాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. రహదారులపై ఉన్న గోతుల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

నిరుపయోగంగా కియోస్క్ యంత్రాలు

రూ.లక్షల ప్రజాధనం వృథా

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

వైకాపా హయాంలో రైతు భరోసా కేంద్రాల్లో(ప్రస్తుతం సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసిన డిజిటల్ కియోస్క్‌లు నిరుపయోగంగా మారాయి. ఈ యంత్రం ద్వారా రైతులు ఎరువులు, విత్తనాలు బుకింగ్ చేసుకోవడంతోపాటు మార్కెట్ ధరలు, ఉద్యాన పంటలు, వాతావరణం, పశుసంవర్ధక, మత్స్య శాఖలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు. దీన్ని స్వయంగా రైతులు వినియోగించుకునేలా అందుబాటులో ఉంచారు. కానీ వారిలో అధికశాతం దీన్ని వినియోగించే పరిజ్ఞానం లేకపోవడంతో వీఏఏల సహకారం తీసుకునేవారు. ఏడాది పాటు దీన్ని బాగానే వినియోగించినా.. క్రమేణా అందులో ఉండే యాప్స్ చరవాణిలోకి రావడంతో వీటి వినియోగం తగ్గి మూలకు చేరాయి. దీంతో రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన యంత్రాలు నిరుపయోగంగా మారాయి.

మండలం	కియోస్క్ యంత్రాలు	మరమ్మతులకు గురైవని
తణుకు	14	0
ఇరగవరం	21	4
అత్తిలి	20	0


తూర్పువిప్పర్రులో మరమ్మతుకు గురైన డిజిటల్ కియోస్క్ యంత్రం

వినియోగం అంతంత మాత్రమే

తణుకు నియోజవర్గంలో తణుకు, ఇరగవరం, అత్తిలి మూడు మండలాలకు సంబంధించి 48 రైతు సేవా కేంద్రాల్లో 55 డిజిటల్ కియోస్క్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కోదాని ధర సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని సిబ్బంది చెబుతున్నారు. అంటే నియోజకవర్గంలో 55 యంత్రాలకు సుమారు రూ.38.50 లక్షల విలువ ఉంటాయి. అంటే ఒక్క నియోజకవర్గంలోనే ఇంత సొమ్ము దుర్వినియోగం అయితే రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వృథా అవుతుంది. వీటి వినియోగం అంతంతమాత్రంగా ఉండటంతో పలు చోట్ల మరమ్మత్తులకు గురై మూలకు చేరాయి. రైతులకు సేవలు చేరువచేస్తామని చెప్పిన వైకాపా నాయకుల మాటలు నీటి రాతలుగానే మిగిలిపోయాయి అని రైతులు వాపోతున్నారు.

శంకరమఠంలో విశేష పూజలు



తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఏలూరు రోడ్డులోని శంకరమఠంలో కొలువైన సర్వమంగళ అమ్మవారికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అలంకరించారు.

గ్రామాల్లో రీ సర్వే గ్రామ సభలు

తాలూకాఫీసు కూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలో ఈనెల 30 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎమ్ సునీల్ కుమార్ గురువారం తెలిపారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని తెలియ జేశారు.

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు రీసర్వే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వై.శ్రీనివాస్ తెలిపారు. భూములకు సంబంధించిన రీసర్వే సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. భూసమస్యలు ఉన్నవారు గ్రామసభల్లో తెలియజేస్తే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 18 నుంచి 30 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. 18న పాలి, 19 కంచుమర్రు, స్కిన్నెరపురం, 22 ఈడూరు, 23 కొమ్మర, 24 మంచిలి, 25 ఉనికిలి, 26 తిరుపతిపురం 28 బల్లిపాడు 29 గుమ్మంపాడు, వరిఘేడు 30న ఆరవల్లిలో సభలు నిర్వహిస్తామన్నారు.

ప్రతి కుటుంబానికి అండగా ఉంటా


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బొలిశెట్టి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం, కొత్తూరు గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి అటకెక్కిందన్నారు. ఇది మంచి ప్రభుత్వం, పల్లె పండగ కార్యక్రమాల ద్వారా గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతున్నాయన్నారు.

సత్వరమే సమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే


స్థానికులతో మాట్లాడుతున్న రాధాకృష్ణ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 29వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని సత్వరమే తొలగించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఉన్న వివిధ సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని సైకాలజిస్ట్, వ్యక్తిగత వికాస నిపుణుడు అక్కింశెట్టి రాంబాబు అన్నారు. గురువారం సాయంత్రం తణుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఆనందం మస్తాన్ రావు అధ్యక్షతన స్థానిక కార్యాలయం వద్ద మానసిక సమస్యలు- పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యక్తిగతంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎలా ఉండాలి, మానసిక సమస్యలు ఎన్ని రకాలు, పిల్లలు, పెద్దల్లో వచ్చే మానసిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కటారి సిద్ధార్థ, పుట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అవసరం


అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవసరమని సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఉన్న ఎస్సీ, బీసీ వసతి గృహాలను గురువారం ఆయన సందర్శించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల తదితర వాటిని పరిశీలించి దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి వై.మౌనిక, వసతి గృహ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భావి పౌరులుగా తీర్చిదిద్దుతాం

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నమూనా ఎన్నికలు(మాక్ పోలింగ్) నిర్వహించారు. దేశ్ అప్నాయేస్ సహయోగ్ ఫౌండేషన్(డీఏఎస్ఎఫ్) ఆధ్వర్యాన ఆక్టిజన్ క్లబ్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు గుళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ... విద్యార్థులను చైతన్యవంతులుగా చేసి భావిపౌరులుగా తీర్చిదిద్దడమే క్లబ్ ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం అధ్యక్షురాలిగా కొడుదుల వర్షిత, ఉపాధ్యక్షురాలిగా లింగంపల్లి అర్పిత ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులు కనకారావు, గవరయ్య, గంగా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు వేసవిలో నిర్వహించాలి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను శిక్షణ పేరుతో పాఠశాలలకు దూరం చేయడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ రాజగోపాల్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1, 2 తరగతుల ఉపాధ్యాయులకు ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు తిరుపతిలో ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వడాన్ని ఏపీటీఎఫ్ వ్యతిరేకిస్తోందన్నారు. ఇటువంటి శిక్షణ తరగతులను వేసవి సెలవుల్లో నిర్వహించాలని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: దిక్కులేని వారికే మేమున్నామంటూ..అనాథ శవాలకు అన్నీ తామే అయి అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు ఉందుర్తిపాల్ ఫౌండేషన్ సభ్యులు. ఇటీవల తణుకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద 55- 60 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందారు. కొద్ది రోజులుగా మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచగా ఎవరూ అతనికోసం రాలేదు. దీంతో ఉందుర్తిపాల్ ఫౌండేషన్, పైడిపర్రు, తేతలి లయన్స్ క్లబ్ సంయుక్తంగా పోలీసుల సంరక్షణలో మృతదేహానికి గురువారం అంత్యక్రియలు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉందుర్తి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వైద్యులు శోభాశరన్ ఆర్థిక సహకారంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో దున్నా అమర్‌బాబు, నేకూరి తరుణ్, విప్పర్తి చెర్రీ, పసల నాని, తలపాకు అఖిల్, అభిషేక్ బోస్, జోహన్నాస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక బాలురోన్నత పాఠశాల విద్యార్థి అఖిల్ శ్రీవర్మ రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎంవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఏలూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు చెప్పారు. విద్యార్థిని పీడీ పద్మావతి, ఉపాధ్యాయులు, సిబ్బంది గురువారం అభినందించారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచుదాం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన లోపాలను గుర్తించి, వారిలో సామర్థ్యాలు పెంపొందించాలని ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ సూచించారు. నారాయణపురం ఉన్నత పాఠశాలలో గురువారం అభ్యసన వైకల్యం(డిస్లెక్సియా) వారోత్సవాలు నిర్వహించారు.

కంకరకు రెక్కలు..!


లారీల్లోకి కంకర, మట్టి లోడు చేస్తున్న జేసీబీలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే : తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను, కొత్తూరు గ్రామాల్లో ఆంగ్లేయుల కాలంలో సాగుకు మాత్రమే వినియోగించాలని నిరుపేదలకు భూములు పంచారు. వీటిని గ్రావెల్ మాఫియా లీజుకు తీసుకుని భారీగా తవ్వకాలు చేస్తోంది. కార్యాలయాల ముందు నుంచి లారీలు వెళుతున్నాయి. ఫిర్యాదులు వస్తున్నా అధికారులు మిన్నకుంటున్నారు. ఆరుగొలను, కొత్తూరు గ్రామాల్లో 200 ఎకరాలు బీఫామ్, 130 ఎకరాల జడ్పీ భూములు ఉన్నాయి. ఆయా భూముల్లో విలువైన గ్రావెల్ ఉండటంతో అక్రమార్కుల కన్ను పడింది. ★ ఆయా గ్రామాల పరిధిలో 200 వరకు క్వారీలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం 200 లారీలు, 40 జేసీబీలు పని చేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయి. ఒక్కో లారీకి దూరాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.7 వేలు వసూలు చేస్తున్నారు. ★ క్వారీలు తవ్వేస్తూ ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. సంబంధిత పంచాయతీలకు సీనరేజి చెల్లించాలి. రోజూ వందల లారీలు గ్రావెల్ తరలిస్తున్నా నయాపైసా చెల్లించడం లేదు.


తవ్వకాల అనంతరం విద్యుత్తు స్తంభాల పరిస్థితి ఇలా..

యథేచ్ఛగా తవ్వకాలు

నిర్వాహకులు అధికారులు, రైతుల నుంచి 20 అడుగులు తవ్వుతున్నామని అనుమతి తీసుకుని దీనికి విరుద్ధంగా 40 నుంచి 60 అడుగులు పైనే తవ్వేస్తుండటం గమనార్హం. "గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వి లారీల్లో తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం" అని తహసీల్దారు సునీల్ కుమార్ పేర్కొన్నారు.

రామాయణంలో మధురానుభూతిగా ప్రతి ఘట్టం


వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వాల్మీకి రచించిన రామాయణంలో ప్రతి ఘట్టం ఓ మధురానుభూతి అని గంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు వావిలాల సరళా దేవి కొనియాడారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక పురుషుల గ్రంథాలయంలో అధికారిణి కె సుగుణ అధ్యక్షతన వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వావిలాల శాంతి ప్రసూన, ఎం జ్యోతి, వి కరుణ తదితరులు పాల్గొన్నారు. *తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆర్‌కే ఫణిధర్ అధ్యక్షత వహించి వాల్మీకి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. గణితశాస్త్ర అధ్యాపకులు ఆర్ఎస్ఎం భూపాల్, తెలుగు అధ్యాపకురాలు డి కనకమహాలక్ష్మి, పద్మశ్రీ, వై విజయకుమార్ మాట్లాడారు.

తూడు తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలోని పెంటపాడు, జట్లపాలెం, యానాలపల్లి, కోరుమిల్లి, వల్లూరుపల్లి, చింతపల్లి, బి.కొండేపాడు, ముదునూరు, ఉమామహేశ్వరం తదితర గ్రామాల్లోని తాగునీటి చెరువులు పసర్లు పట్టి, తూడు అలుముకుపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈ నెల 17న 'కాలుష్య చెరలో చెరువులు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఇన్‌ఛార్జి డీఎల్పీఓ, ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ ఆయా గ్రామాల్లోని చెరువులను గురువారం పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో చెరువులో తామర తూడు, పసర్లు తొలగించారు. చెరువుల చుట్టూ శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన ఇంజినీరింగ్ విద్యార్థి మృతదేహం లభ్యం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ గోపులంక పుష్కర రేవు వద్ద గోదావరిలో మునిగి గల్లంతైన ఇంజినీరింగ్ విద్యార్థి కుతాని సాయిచంద్ర(21) మృతదేహం గురువారం రాత్రి లభించింది. స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు బుధవారం పుష్కర రేవులో దిగిన సాయిచంద్ర గల్లంతయ్యాడు. జిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెంనకు చెందిన ఏడుగురు యానాం విహార యాత్రకు వెళ్లి వస్తూ ఇక్కడ గోదావరిలో దిగిన సమయంలో అతడు గల్లంతైన విషయం తెలిసిందే. రాజమహేంద్రవరం ఎ.వి.అప్పారావు రోడ్డుకు చెందిన సాయిచంద్ర కుటుంబ సభ్యులు, బంధువులు, మిగిలిన ఆరుగురు విద్యార్థులు గురువారం రాత్రి వరకు గోదావరి ఒడ్డున మృతదేహం ఆచూకీ కోసం ఎదురుచూశారు. రెండు పడవలపై 14 మంది జాలర్లు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. చివరకు అతడు మునిగిపోయిన ప్రాంతంలోనే రాత్రి సమయానికి మృతదేహం తేలింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్‌డీఆర్ఎఫ్ ఆర్ఎస్సై శివకుమార్ బృందం గురువారం రాత్రి అక్కడికి చేరుకుంది.

ఎక్కడికక్కడ చెత్త మేటలు


మిడ్‌లెవల్ కాలువపై నిర్మించిన వంతెనపై వ్యర్థాలు

పెంటపాడు, న్యూస్‌టుడే : ఓ వైపు డంపింగ్‌యార్డు సమస్య..మరో వైపు మురుగుకాలువలు అధ్వానంగా ఉండటంతో ఎక్కడకక్కడ వర్షపు నీరు, మురుగు నిలిచి రహదారులు మడుగులను తలపిస్తున్నాయి. మండల కేంద్రం పెంటపాడులో పారిశుద్ధ్యం పడకేసింది. జనాభా పెరుగుతున్నా... ఆ స్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో అభివృద్ధి కుంటుపడి ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు.

★ అప్పటి తెదేపా పాలనలో గ్రామంలో సేకరించిన చెత్త మిడ్‌లెవల్ కాలువ అవతలవైపు ఉన్న ఖాళీస్థలంలో వేసేవారు. గత వైకాపా పాలనలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చెత్తను ఖాళీస్థలంలో వేయకుండా రహదారి, వంతెనపై వేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. రెండేళ్లుగా చెత్తను శ్మశానంలోనే వేస్తున్నారు. ప్రస్తుతం శ్మశానవాటిక దారి పొడవునా చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది. శ్మశానానికి ఆనుకొని ఉన్న ఎస్సీకాలనీ, కనకసుందరం కాలనీల ప్రజలకు దోమలతో వెతలు తప్పడం లేదు. సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా శాశ్వత పరిష్కారం దొరకడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు డంపింగ్ యార్డు సమస్యని పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామం	పెంటపాడు
జనాభా	వార్డులు
13500	16
పారిశుద్ధ్య కార్మికులు	15
రోజూ సేకరించే చెత్త	1.5 టన్నులు

"సమస్యను స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్మశానంలో చెత్త, వ్యర్థాలు తొలగిస్తున్నాం." అని ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ అన్నారు.

fssai XL మినరల్ వాటర్‌కు డీలర్స్ కావలెను

అత్యంత క్వాలిటీ, ఫుడ్ లైసెన్స్‌తో 20 సం॥రాలుగా ప్రజాదరణ పొందిన XL బ్రాండ్ & 9 Pure బ్రాండెడ్
★ వాటర్ ప్యాకెట్లు
★ 500 ML., ఒక లీ॥ వాటర్ బాటిల్స్
★ 20లీ॥ B.T. క్యాన్స్
★ 20లీ॥ కూలింగ్ క్యాన్స్‌కు
ఏరియావైజ్ డీలర్స్ కావలెను.

WE'RE HIRING
మినరల్ వాటర్ బాటిల్ & వాటర్ ప్యాకెట్స్ ప్యాకింగ్ మిషన్ ఆపరేటర్స్ కావలెను.
అనుభవం లేని వారికి నెలకి 15000/-
అనుభవం ఉన్న వారికి నెలకి 20000 - 25000/-
● అర్హత: ITI (ఫిట్టర్, ఎలక్ట్రికల్)
● అనుభవం ఉన్నవారికి చదువు అవసరం లేదు

లీలా బేవరేజస్- పాలకొల్లు సెల్: 98666 02762



ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ప॥గో॥జిల్లా, ఏలూరు
బ్రాంచ్: తాడేపల్లిగూడెం మెయిన్

వ్యవసాయేతర బంగారు నగల వేలం ప్రకటన

క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖాగా పెట్టి అప్పు తీసుకుని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం 28-11-2024 గురువారం మధ్యాహ్నం గం. 3.00లకు బ్యాంకు ఆవరణలో బంగారు ఆభరణములు వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకుని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ తెలిపిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయటమైనది.

వ. నెం.	లోన్ నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	ఆభరణముల బరువు గ్రాములలో
1	207000801236	బత్తుల భారతి భర్త బత్తుల లాజరు తాళ్ళముదునూరుపాడు, తాడేపల్లిగూడెం మండలం	47.800

షరతులు: 1. వేలంలో పాల్గొనువారు రూ. 10,000/-లు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి సెక్యూరిటీ డిపాజిట్ వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. వేలంలో ఆభరణములు పొందినవారు సెక్యూరిటీ డిపాజిట్ మినహా మిగిలిన సొమ్ము చెల్లించి ఆభరణములు పొందవలెను. 2. ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, నియమ నిబంధనలను మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 3. వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంక్ వారికి పూర్తి అధికారము కలదు. 4. బంగారం వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని బంగారం రుణానికి సర్దుబాటు చేయగా మిగిలిన మొత్తాన్ని వారికి గల ఇతర ఋణములకు జమచేయబడును.
తేది. 15-10-2024, స్థలం: తాడేపల్లిగూడెం సం/- **బ్రాంచి మేనేజర్,** డి.సి.సి.బి., తాడేపల్లిగూడెం



అమృతమూర్తికి అశ్రునివాళి

ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడు సదా చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ కలిదిండి విశ్వనాథరాజు గారు
రిటైర్డ్ లెక్చరర్, తాడేపల్లిగూడెం
జననం: 4-03-1953 మరణం: 10-10-2024

భార్య: కలిదిండి వసంతలక్ష్మి
కుమారుడు: కలిదిండి తేజ్ కుమార్- కోడలు: రూప
కుమార్తె: మంతెన శిరీష అల్లుడు: వెంకట రామరాజు
మనుమలు, మనుమరాండ్రు: కలిదిండి శాన్వి, అభిరామ్ వర్మ, మంతెన మనూవర్మ, లహరి
మరియు కుటుంబ సభ్యులు

దశాహం: ది. 20-10-2024 ఆదివారం తాడేపల్లిగూడెం కోతిబొమ్మ సెంటర్ రోడ్, గంగాధర రెసిడెన్సీ (ఫ్లాట్ నెం: 403) నందు జరుపబడును. సెల్: 82473 07975, 98851 15730

(c) eenadu